

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా అన్నమయ్య జిల్లా

బుధవారం 25, సెప్టెంబర్ 2024 8 పేజీలు

మాతృమరణాలపై కలెక్టర్ సమీక్ష

విశాలాంధ్ర -కడప : కడప జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని స్పందన హాల్ నందు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ మాతృ మరణాలపై సమీక్ష సమా వేశము నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రములు కాజీపేట, దువ్వూరు, టేకురుపేట, బిధనంచేర్ల మరియు నాగలకట్ట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రములకు సంబంధించిన మాతృ మరణాలపై సమీక్ష నిర్వహిం చారు. మరణాలకు గల కారణాలను సంబంధిత పి.హెచ్.సి వైద్యులు, ఉన్నత ఆసుపత్రుల స్పెషలిస్ట్ వైద్యులు మరియు ప్రైవేట్ నర్సింగ్ హోమ్ వైద్యులతో చర్చించారు. ఆయా ఆసుపత్రుల యందు అందించిన సేవలు గురించి అడిగారు. డి.సి.హెచ్.ఎస్ గారినీ సామాజిక ఆరోగ్య కేంద్రంల నుండి జరుగుతున్న రిఫరల్స్ గురించి ఎంక్వైరీ చేయాలని తెలిపారు. మాతృ మరణములు జరగకుండా అన్ని స్థాయిలలో సరైన సేవలు అందించాలని, -4లో

అర్హులందరికీ పారదర్శకంగా ప్రభుత్వ పథకాలు

మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర-గాలివీడు: అర్హులందరికీ పారదర్శకంగా ప్రభుత్వ పథకాలను అందజేయడం జరుగుతుందని రాష్ట్ర రవాణా,యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం గాలివీడు మండలం, గోపనపల్లె గ్రామంలో "ఇది మంచి ప్రభుత్వం" ప్రజా దర్బార్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయచోటి నియోజకవర్గాన్ని రాబోయే ఐదు సంవత్సరాలలో ఆదర్శ నియోజకవర్గంగా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు.ప్రభుత్వం ఏర్పడిన 100 రోజులలో వివిధ సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజల నుంచి "ఇది మంచి ప్రభుత్వం"అనిపించుకోవడం జరిగిందన్నారు.దీంతో నేడు రాష్ట్ర వ్యాప్తంగా ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు.గతంలో వాలంటీర్ల వ్యవస్థను ఏర్పాటు చేసి వారిని సొంత పనులకు ఉపయోగించుకుని ఇప్పుడు గాలికి వదిలేయడం జరిగిందన్నారు. చాలా మంది నిరుద్యోగులు గత ఐదు సంవత్సరాలుగా డీఎస్సీ కోసం ఎదురు చూడడం జరిగిందని కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే డిఎస్సీ కి నోటిఫికేషన్ ఇచ్చి మెగా డీఎస్సీ ద్వారా 16,437 టీచర్ పోస్టులు పారదర్శకంగా భర్తీ చేసి నిరుద్యోగ సమస్యను నివారించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. గాలివీడు మండలం అభివృద్ధిలో వెనుకబడి ఉందని ఈ ప్రాంతంలో త్వరలో రోడ్లు డ్రైనేజీ మంచినీటి సమస్య పరిష్కరించడం జరుగుతుం దన్నారు. అర్హులందరికీ ఇల్లు కార్యక్రమంలో భాగంగా రాయచోటి నియోజకవర్గం లోని ఆరు మండలాలలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. గతంలో ఇల్లు మంజూరుకు సంబంధించి ఎన్నో అవకతవకలు జరిగాయని వాటన్నింటినీ సరిదిద్దడం జరుగుతుం దన్నారు. గత ప్రభుత్వంలో భూ ఆక్రమణలు జరిగాయని అవన్నీ తిరిగి స్వాధీనం చేసుకొని పేదలకు పంచడం జరుగుతుం దన్నారు. రాబోయే ఐదు సంవత్సరాలలో రాయచోటి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడం జరుగుతుందని ఇందుకు ప్రతి ఒక్కరు తమకు సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తండ్రి హత్య కేసులో కొడుకు, కోడలు,కోడలు తమ్ముడికి

యావజ్జీవ కారాగార శిక్ష

- ఒక్కొక్కరికి రూ.4 లక్షల జరిమానా

– అక్రమసంబంధం వద్దన్నందుకు,ఆస్తి ఇవ్వనన్నందుకు

9 ఏళ్ళక్రితం దారుణహత్య

విశాలాంధ్ర బ్యూరో , కడప: ఆస్తి ఇవ్వను అనడంతో పాటు అక్రమ సంబంధానికి అడ్డు వస్తున్నాడన్న కారణంగా తండ్రిని హత్య చేసిన కొడుకు, కోడలు, మరొకరికి యావజ్జీవ కారాగార శిక్ష విధించడంతో పాటు, ఒక్కొక్కరికి రూ.4 లక్షల జరిమానా విధిస్తూ సెకండ్ ఏ.డి.జె ప్రొద్దుటూరు కోర్టు జడ్జి జి.ఎస్ రమేష్ కుమార్ మంగళవారం తీర్పు ఇచ్చారు. తొమ్మిదేళ్ల క్రితం మైదుకూరు పరిధిలో దారుణ హత్య కేసు లో ముద్దాయిలైన హతుడు ముద్దంశెట్టి వెంకటసుబ్బయ్య కొడుకు ముద్దంశెట్టి శివప్రసాద్ (ఎ1) మైలారం జగన్నాథ్ (ఎ2) కోడలు ముద్దంశెట్టి సుప్రజ(ఎ3) లకు కోర్టు కేసులో సాక్ష్యాధారాలను పరిశీలించి శిక్ష విధించింది. కేసు వివరాలలోకి వెళితే హతుడు ముద్దంశెట్టి వెంకట సుబ్బయ్య (63) కడప నగరంలోని లక్ష్మి భవన్ హొటల్ ను నిర్వహించేవాడు. హతుడికి భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె సంతానం. పెద్ద కొడుకు నాగరాజు కు ప్రస్తుత కేసులో ఏ 3 అయిన సుప్రజ తో వివాహం చేశారు. వీరికి ఇద్దరు కుమార్తెలున్నారు. కొద్ది కాలం తర్వాత నాగరాజు ఇంటి సమస్యలతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ క్రమంలో నాగరాజు తండ్రి, హతుడు అయిన వెంకటసుబ్బయ్య తన కోడలు అయిన సుప్రజ కు హొటల్ నిర్వహణ బాధ్యతలు అప్పగించాడు. సుప్రజ హొటల్ లో పని చేసే ఓ వ్యక్తితో అక్రమ సంబంధం ఏర్పరుచు కుంది. ఈ నేపథ్యంలో సుప్రజ ను మామ వెంకటసుబ్బయ్య మందలించి హైదరాబాద్ నగరంలోని చిన్నకొడుకు శివప్రసాద్ వద్దకు పంపాడు. సుప్రజ మరిది అయిన శివప్రసాద్ తో అక్రమ సంబంధం పెట్టుకున్నట్లు తెలిసి హైదరాబాద్ లో కోచింగ్ తీసుకుంటున్న హతుడి కుమార్తె రాజేశ్వరి తన అన్న అయిన శివప్రసాద్ ను, సుప్రజను మందలించింది. అనంతరం -3లో

పరీక్షలు చేయించుకుందాం... క్యాన్సర్‌ను జయిద్దాం..!

పోలీస్ కుటుంబాల మహిళలకు ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు ప్రారంభం

విశాలాంధ్ర -కడప : పోలీస్ శాఖలోని మహిళా సిబ్బంది, వారి కుటుంబాల్లోని మహిళలు సకాలంలో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు సద్వినియోగం చేసుకుని సంపూర్ణ ఆరోగ్యంతో జీవించాలని అదనపు ఎస్.పి (అడ్మిన్) శ్రీ కె.ప్రకాష్ బాబు గారు సూచించారు. పోలీస్ సంక్షేమంలో భాగంగా జిల్లా ఎస్.పి శ్రీ వి.హర్ష వర్ధన్ రాజు ఐ.పి.ఎస్ గారి ప్రత్యేక చొరవతో విజయవాడ మణిపాల్ ఆస్పత్రి సహకారంతో మంగళవారం ఉచితంగా నిర్వహించే బ్రెస్ట్, గర్భాశయ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను(పాప్ స్మియర్, మామోగ్రాం) అదనపు ఎస్.పి (అడ్మిన్) శ్రీ కె.ప్రకాష్ బాబు గారు, ఏ.ఆర్ అదనపు ఎస్.పి శ్రీ ఎస్.ఎస్.వి కృష్ణారావు గారు ఉమేష్ చంద్ర కల్యాణ మండపంలో జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ (అడ్మిన్) గారు మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, అనారోగ్య లక్షణాలు గుర్తిస్తే వెంటనే వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకుంటూ తగిన చికిత్స తీసుకుని వ్యాధిని నయం చేసుకోవచ్చున్నారు. క్యాన్సర్ కు సంబంధించి స్క్రీనింగ్ అనేది ఒక ముఖ్యమైన ప్రక్రియ అన్నారు. వ్యాధి లక్షణాలు కనబడకుండానే వ్యాధి మనలో వ్యాపించిందా..అనేది ముందుగానే గుర్తించే విధానాన్ని స్క్రీనింగ్ అంటారని తెలిపారు. లక్షణాలను గుర్తించిన తర్వాత అవసరమైన పరీక్షలు చేయడం ద్వారా వ్యాధిని కనుక్కునే పద్దతిని వ్యాధి నిర్ధారణ పరీక్షలు అంటారన్నారు. స్క్రీనింగ్ ద్వారా క్యాన్సర్ ను గుర్తించినట్లయితే ప్రాథమిక దశలోనే, అతి తక్కువ ఖర్చుతో పూర్తిగా నయం చేసే అవకాశం ఉంటుందన్నారు. అలా కాకుండా వ్యాధి లక్షణాలు కన్పించిన తర్వాత వైద్యులను -3లో

ఆశాల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

విశాలాంధ్ర-కడప రూరల్ : జిల్లాలోని ఆశా కార్యకర్తల సమస్యల పరిష్కారం కోసం జిల్లా వ్యాప్తంగా ఆశా కార్యకర్తలకు ఉన్న సమస్యలను పరిష్కరిస్తామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన ఆశా గ్రీవెన్స్ సమావేశమునకు స్పందన కరువైందని ఆశాలు గైరు హాజరు కావడం జరిగిందని ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు పి సుభాషిణి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గుంటి వేణుగోపాల్, జిల్లా అధ్యక్షురాలు యు. మరియమ్మ, ప్రధాన కార్యదర్శి కె.కల్పన, బి.శాంతమ్మ తెలిపారు. జిల్లాలోని ఆశా కార్యకర్తలకు సంబంధం లేని పనులు చేపిస్తున్నారని ఆశాలను రాజకీయ నాయకులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధికారులు అదనపు పని చేయాలని వేధిస్తున్నారని అదనపు పని చేయకపోతే రాజీనామా చేసి వెళ్లిపోవాలని బలవంత పెడుతున్నారని, రక్త పరీక్షలు, టీ.బి పరీక్షలు, గల్ల పరీక్షలు, ఎన్సీడీసీడీ సర్వే ఇవి ఏవి ఆశాలకు సంబంధం లేని పనులని వాటిని కూడా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధికారులు బలవంత పెట్టి భయపెట్టి పనులు చేపించుకుంటున్నారని అనేకమార్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నాగరాజు గారికి తెలియజేసిన ప్రయోజనం లేకపోవడంతో జిల్లా వ్యాప్తంగా ఆశా కార్యకర్తల సమస్యల గురించి ఆశా గ్రీవెన్స్ సమావేశంలో చెప్పుకున్న ప్రయోజనం ఉండదని భావించి ఆశా కార్యకర్తలు ఎవరు కూడా హాజరు కాలేదని తెలిపారు. జిల్లాలో 15 వందలకు పైబడి ఉన్న ఆశా కార్యకర్తలలో కేవలం 40 మంది లోపు ఆశాలు హాజరు కావడం జరిగిందని అన్నారు. ఆశాల సమస్యల పట్ల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి నిర్లక్ష్యమే ఆశా గ్రీవెన్స్ సమావేశం ఫెయిల్యూర్ కావడానికి -5లో

మంచి ప్రభుత్వానికి విశేష స్పందన

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ అధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా కొనసాగుతున్న ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమా నికి విశేష స్పందన లభించింది.మంగళవారం వినాయక నగర్ లో సచివాలయ సెక్రెటరీ దొరబాబు,ఎనర్జీ అసిస్టెంట్ జయకృష్ణ, కూటమి నాయకులు సీనియర్ నాయకులు మాజీ ఎంపిటిసి బత్తిన ఆనంద్ యాదవ్, మైనార్టీ నాయకులు లాల్ భాష,జి మణిదీప్తికుమార్ తదిత రులు ఇంటింటికీ వెళ్లి కుటుంబ సభ్యులకు ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలు పంపిణీ చేసి వారిలో చైతన్యం తీసుకువచ్చారు.

డబుల్‌రోడ్డు నిర్మాణానికి భూమిపూజ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : నియోజకవర్గ అసెంబ్లీ కేంద్రం కోడూరు నుండి చిట్వేల్ వరకు డబల్ రోడ్డు నిర్మాణం కొరకు తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కారూపానందరెడ్డి, ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మంగళవారం ఉదయం భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోడూరు నుండి చిట్వేల్ వరకు డబల్ రోడ్డు నిర్మాణం కొరకు 15 కిలోమీటర్లుకు జాతీయ రహదారి ఫండ్స్ 27 కోట్ల రూపాయల 48 లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నామన్నారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తాతంశెట్టి నాగేంద్ర, బత్తిన వేణుగోపాల్ రెడ్డి,కట్టా గుండయ్యనాయుడు, సింగ మాల మల్లిఖార్జున రెడ్డి,జోగినేని మణి,ఆర్ అండ్ బి డిఇఇ జయచంద్రారెడ్డి, తిమ్మిశెట్టిపల్లి మణి,కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఖాళీ పోస్టులను వీఆర్ఏలతో భర్తీ చేయాలి

విశాలాంధ్ర-కడప రూరల్ : కడప జిల్లా వ్యాప్తంగా తహసీల్దార్ కార్యాలయాల్లో ఖాళీగా ఉన్న అటెండర్, వాచ్మెన్, రికార్డ్ అసిస్టెంట్, డ్రైవర్, కంప్యూటర్ ఆపరేటర్ పోస్టులను అర్హులైన వీఆర్ఏలతో భర్తీ చేయాలని ఏపీ వీఆర్ఏ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాష్ట్ర అధ్యక్షుడు జి.ధైర్యం, వీఆర్ఏ సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొమ్మది ఈశ్వరయ్య,జిల్లా అధ్యక్షులు కోడూరు పుల్లయ్యలు అన్నారు. మంగళవారం కలెక్టరేట్లో జాయింట్ కలెక్టర్ ను వీఆర్ఏ సంఘం నేతలు కలిసి సమస్యల పైన వినతి పత్రం సమర్పించారు. వారు మాట్లాడుతూ అటెండర్ మరియు వాచ్మెన్లు లేకపోవడంతో జిల్లా వ్యాపితంగా చాలా మండలాలలో వీఆర్ఏలతో పగలు నైటు డ్యూటీలు ను నిబంధనలకు విరుద్ధంగా వీఆర్ఏలతో చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీఆర్ఏలకు ఇస్తున్న గౌరవ వేతనం 11వేల రూపా యలు మాత్రమేనని.. ఇలా డ్యూటీలు వేసి ప్రతిసారి ఆఫీసుకు పిలిపించుకోవడం వల్ల వీఆర్ఏల పైన ఆర్థిక భారం పడుతుందని అన్నారు. జాయింట్ కలెక్టర్ని కలిసిన వారిలో వీఆర్ఏ సంఘం నాయకులు శ్రీనివాసులు, పురుషోత్తం, లక్ష్మీనారాయణ, వెంకటేష్, ఓబయ్య ఉన్నారు.

'పొలం పిలుస్తోంది' సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర–రామసముద్రం: కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహిస్తోందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ సత్యనారాయణ సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మండలంలోని పెద్దకుర పల్లె పంచాయతీలో పాల్గొని మాట్లాడు తూ వ్యవసాయ, పశుసంవర్ధక, ఉద్యానవన శాఖ అధికారులు అంతా ఒకే చోటికి వచ్చి ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తు న్నారని చెప్పారు. ప్రజలు అధికారుల సలహాలు సూచనలు పాటిం చాలని తెలిపారు. కార్యక్రమంలో రోహిణి, ఏవో మోహన్, సర్పంచ్ రెడ్డప్ప నాయుడు, పాల్గొన్నారు.

మెరుగైన సాగు పద్ధతులను అవలంబించాలి

విశాలాంధ్ర - వల్లూరు : రైతులు మెరుగైన సాగు పద్ధతులను అవలంబించాలని మండల వ్యవసాయ అధికారిని డి సాయి జ్యోతి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని బాలుగారి పల్లి, ఇసుకపల్లి గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇసుకపల్లిలో వరి పంటలో ఆకు నల్లి పురుగును వాటి యొక్క లక్షణాలను గుర్తించి వాటికి నివారణ చర్యలు సూచించారు. ఆకు నల్లి నివారణకు గాను స్పైరో మెసిఫిన్ మందును వన్ ఎం.ఎల్ లీటర్ నీటిలో కలిపి ఇచికారి చేసుకోవాలని తెలిపారు. పశు వైద్యాధికారి మారుతి ప్రసాద్ మాట్లాడుతూ సకాలంలో పశువులకు తప్పనిసరిగా వ్యాక్సిన్ లను వేయించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పకృతి వ్యవసాయ సిబ్బంది, వ్యవసాయ విస్తరణ అధికారి, లైవ్ స్టాక్ ఆఫీసర్, గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

కువైట్ యాదవ సంఘం తరపున రూ.లక్ష విరాళం

విశాలాంధ్ర - బద్వేలు : నాలుగు నెలల క్రితం కువైట్లో గుండె పోటుతో మరణించి నటువంటి చిన్న గోపవరం బుర్రి వరద యాదవ మరణించి నారు వారికి ఈరోజు కువైట్ యాదవ సంఘం నుండి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగినది ఎందుకు ఇందులో పాల్గొన్న కోవైటి యాదవ సంఘం సభ్యులకు బద్వేల్ నియోజకవర్గం సభ్యులు గోపవరం సభ్యులు కలిసి బుధవారం అందజేయడం జరిగినది పాల్గొన్నవారు కువైట్ యాదవ సంఘం నుండి పరుకూటి సుబ్బయ్య ఉంటా నరసింహులు కొంతమంది కువైట్ యాదవ సంఘం సభ్యులు నియోజకవర్గం నుండి మరి కొంతమంది సభ్యులు పాల్గొని వరద యాదవ భార్యకు లక్ష రూపాయలుఅందజేయడమైనది.

ఘనంగా జాతీయ సేవా పథక దినోత్సవం

విశాలాంధ్ర-పెద్దముడియం : మండలం కలిచర్ల గ్రామంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నందుఈ రోజు 24/09/2024 జాతీయ సేవా పథకం దినోత్సవంను కళాశాల ప్రిన్సిపాల్ ఎన్. అమరేంద్ర కుమార్, ఎన్. ఎస్. ఎస్ పి. ఒ ఎస్. వెంకటనరసయ్య ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఎన్. ఎస్. ఎస్ ప్రాముఖ్యత గురించి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎన్ ఎస్. ఎస్ పి. ఒ వెంకటనరసయ్య , కళాశాల అధ్యాపకులు రవీంద్ర, ముస్తఫ, శ్రీను, వినాయక రెడ్డి, దావీదు, చిన్న, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

పొలం పిలుస్తుంది కార్యక్రమం

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు మండలం పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా మంగళవారం శివపురం గ్రామపంచాయతీ మరియు దైనకపురంపల్లి గ్రామపంచాయతీలో వ్యవసాయ శాఖ మరియు అనుబంధ శాఖలైన పశు సంవర్ధక శాఖ మైక్రో ఇరిగేషన్ పట్టు పరిశ్రమల పాల్గొనడం జరిగింది. మైక్రో ఇరిగేషన్ ద్వారా రైతులకు కావలసిన డ్రిప్పు మరియు స్ప్రింకర్లను 90 శాతం సబ్సిడీతో రైతులు అప్లై చేసుకోవచ్చు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పి ప్రసన్న మరియు గురు వి రెడ్డి వెటర్నరీ డాక్టర్ గుర్రప్ప మరియు సిద్ధారెడ్డి హరిత మధు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధికి రూ.లక్ష అందజేత

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : మండల కేంద్ర పరిధిలోనే ఆంధ్ర ప్రదేశ్ గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న స్టాఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని సాంఘిక సంక్షేమ గురుకులాల సంస్థ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న పార్ట్ టైం టీచర్స్ విజయవాడ వరద బాధితుల సహాయార్థం సీఎంని కలిసి ఒక లక్ష రూపాయలు డిడి రూపంలో సీఎం రిలీఫ్ ఫండ్‌కు బిఆర్ అంబేద్కర్ గురుకుల పార్ట్ టైం టీచర్స్ అసోషియేషన్ ద్వారా అంద జేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సాం ఘిక సంక్షేమ శాఖ మాత్యులు డాక్టర్ డోలా బాల వీరాంజనేయులు సమక్షంలో వారి చొరవతో టీచర్స్ సీఎంకి అంద జేయడం జరిగింది. సీఎం గురుకులంలో పని చేస్తున్న పార్ట్ టైం టీచర్స్ తక్కువ వేతనాలు తీసుకొం టున్నా 1లక్ష రూపాయలు ఇవ్వడం సంతో షంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గురు రత్నం, వర్మ,ఇస్మాయిల్, జ్యోతి పాల్గొన్నారు.

వరద బాధితులకు శ్రీ విశ్వభారతి హైస్కూల్ చేయూత

విశాలాంధ్ర- గుర్రంకొండ: రాష్ట్రంలో అకాల వరదలతో అతలాకుతలమైన విజయవాడ, విశాఖపట్నం ప్రజలకు గుర్రంకొండ చెందిన విశ్వభారతి పాఠశాల కరస్పాండెంట్ ప్రభాకర్ రెడ్డి పాఠశాల తరపున 55,500 రూపాయలను చెక్ రూపంలో పీలేరు శాసన సభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి చేతికి అందజేశారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ వరదలతో ఇబ్బంది పడుతున్న కుటుం బాలకు తమ సహాయాన్ని అందించామని ప్రతి ఒక్కరూ మానవ దృక్పథంతో సహా సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నౌషాద్ అహ్మద్ జగదీష్ పాల్గొన్నారు.

పొలం పిలుస్తోంది గోడ పత్రాల ఆవిష్కరణ

విశాలాంధ్ర -సుండుపల్లి : మంగళవారం సుండుపల్లి 1,2 ,3 రైతు సేవాకేంద్రాలలో పొలం పిలుస్తోంది గోడపత్రలను మండల ఎంపీపీ మోడీ రాజమ్మ మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషాలు మండల నాయకులతో కలిసి ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలోకి వెళ్లి వరి పంట పొలాలను పరిశీలించారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చెన్నం శెట్టి వెంకటరమణ, వెంకటేశ్వర్లు నాయుడు,మండల ప్రధాన కార్యదర్శి ప్రసాద్ రాజు, రామరెడ్డి సుబ్బారావు దామోదర్ నాయుడు,చాన్ భాష,రామా శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించే విషయంపై సమావేశం

విశాలాంధ్ర -కడప : కడప జిల్లా ఆరోగ్య శాఖ కార్యాలయంలోని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే.నాగరాజు గారి ఛాంబర్ నందు కడప జిల్లా ఆశా వర్కర్ల సమస్యలను పరిష్క రించే విషయమై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశ ము నందు 19 మంది ఆశాలు తమ సమస్యలను లిఖితపూర్వతముగా డి.ఎం అండ్ హెచ్.ఓ కి ఇచ్చారు. డాక్టర్ కె. నాగరాజు డి.ఎం. హెచ్.ఓ మాట్లాడుతూ ఆశా వర్కర్ల సమస్యలను నా పరిధిలో ఉన్న వాటిని పరిష్కరిస్తానని మిగిలిన సమస్యలను ప్రభుత్వానికి నివేదిస్తామని తెలిపారు. మరియు ప్రతి మూడు నెలలకు ఒకసారి ఆశా వర్కర్లతో సమావేశం ఏర్పాటు చేసి వారి సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు. ఈ సమావేశమునకు డాక్టర్ ఉమామహే శ్వర కుమార్ డి.ఐ.ఓ మరియు పి.ఓ.డి.టి.టి, భారతి హెచ్.ఇ.ఈ.వో, అరుణకుమారి డి. పి.హెచ్.ఎన్.ఓ, రమేష్ కుమార్ ఆఫీస్ సూపరింటెం డెంట్ మరియు 50 మంది ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

సంక్షేమ పాలన అందించడమే ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : మండల పరిధిలోని, గొడ్లవీడు, చౌదరివారిపల్లె పంచాయతీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సంక్షోభంలో సంక్షేమం అందించి అభివృద్ధికి రెక్కలు తొడిగి మొదటి వందరోజుల్లోనే ఇది మంచి ప్రభుత్వం అని ప్రజలతో అనిపించుకుంటోంది. కూటమి ప్రభుత్వం ఈ 100 రోజుల్లో ప్రజలకు మెచ్చిన కొన్ని ముఖ్యమైన కార్యక్రమాల భాగంగా ప్రజలకు తెలియజేసేందుకు గ్రామ సభలను ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. అందులో భాగంగానే గొడ్ల వీడు, చౌదరి వారి పల్లెపంచా యతీలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది ఆయ న తెలి పారు. ఈ కార్య క్రమం లో అధ్యక్షా వహిం చి మండల అభివృద్ధి అధికారి, వెంగముని సర్పంచ్ చెన్న కృష్ణారెడ్డి మండల తెలుగుదేశం పార్టీ ముఖ్య అతిథులుగా హాజరయ్యా రు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బసిరెడ్డి జయరామి రెడ్డి, భాస్కర్ రెడ్డి, వెల్లటూరు సాంబ శివారెడ్డి, పూజ, శివ యాదవ్, మాజీ సర్పంచ్, వెంకటేశ్వర్లు, చౌదరి వారి పల్లె తెలుగు దేశం పార్టీ నాయకులు కొండారెడ్డి, రామ సుబ్బారెడ్డి సిద్ధారెడ్డి, సుధాకర్, రామచంద్రుడు, ఓబుల్ రెడ్డి, సురేందర్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాసులు, ప్రతాప్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధి చంద్రబాబు లక్ష్యం..

విశాలాంధ్ర-నందలూరు : రాష్ట్రంలోని ప్రజల సంక్షేమం రాష్ట్ర అభివృద్ధే ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు లక్ష్యమని నందలూరు మండలం సర్పంచుల సంఘం అధ్యక్షులు నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జంబు సూర్యనారాయణ అన్నారు. మంగళవారం నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీలోని రెండవ సచివాలయం పరిధిలో మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. వందరోజుల పాలనలో కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల్లో భాగంగావాటిని అమలు చేస్తూ ముందుకు తీసుకువెళ్తుందన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల్లో ఇప్పటికే పింఛన్ల పెంపు.మెగా డీఎస్సీ .ఐదు రూపాయలకే భోజనం. ప్రతినెలా ఒకటో తేదీన జీతాలు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు. స్థానిక సంస్థలకు నిధులు అందజేసి ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా అమలు చేస్తున్న ప్రభుత్వం అన్నారు. దీపావళికి ఉచిత గ్యాస్ సిలిండర్లు. త్వరలోనే ఉచిత బస్సు ప్రయాణం పథకాలకు శ్రీకారం చుట్టబోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వక్ఫ్ బోర్డు మాజీ కార్యదర్శిసయ్యద్ అమీర్ టిడిపి బీసీ నాయకులు కానుకృతి వెంకటయ్య చామంచి పెంచలయ్య నారపు శెట్టి శివ షేక్ మౌలా మట్టి బాబు మెహర్ ఆకుల చలపతి శివ నరసింహులు కుర్మని ఆంజనేయులు గురు ప్రసాద్ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు సచివాలయ సిబ్బంది చంద్రశేఖర్ ప్రసన్న కుమార్ రామాంజనేయులు చంద్ర పావని సంయుక్త లక్ష్మి సుధాకర్ రెడ్డి రవి నరసింహులు పాల్గొన్నారు.

సిఈ మల్లికార్జున్ రెడ్డికి ఘన సన్మానం

విశాలాంధ్ర-పులివెందుల: నీటిపారుదలశాఖ చీఫ్ ఇంజనీర్ మల్లికార్జున రెడ్డికి ఘన సన్మానం లభించింది. సాగునీటిరంగంలో విశిష్ట సేవలందించినందుకు గుర్తుగా రాయలసీమ రాష్ట్ర సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ కుంచం వెంకట సుబ్బారెడ్డి ప్రొద్దుటూరులో మంగళవారం ఆయన్ను దుశ్శ లువతో లవతో సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ఏడాది ఫిబ్రవరిలో మల్లికార్జున రెడ్డి నీటిపారుదలశాఖలో సిఈ గా బాధ్యతలు చేపట్టా రన్నారు. ఆయన బాధ్యతలు స్వీకరించిన తర్వాత సీమ పరిధిలోని సాగునీటి ప్రాజెక్టులలో నీరు సమృద్ధిగా ఉండటం ఆనందంగా ఉందన్నారు. విధులను సమర్థవంతంగా నిర్వహించ డంలో ఆయనకు ఆయనే సాటి అని కొనియాడారు. మున్ముందు కూడా మల్లికార్జున రెడ్డి మరిన్ని విశిష్ట సేవలు అందించి పేరు ప్రఖ్యాతలు తీసుకొస్తారని ఆయన ఆకాంక్షించారు.

యావజ్జీవ కారాగార శిక్ష

(మొదటి పేజీ తరువాయి) సుప్రజ తన వాటా ఆస్తి తనకు పంచి ఇవ్వాలని మామ ను కోరగా సుప్రజకు ఇవ్వనని నిరాకరించాడు. 6 ఎకరాల పొలాన్ని సుప్రజ ఇద్దరు ఆడపిల్లలకు పంచుతానని చెప్పాడు. దీంతో ముద్దాయిలు శివప్రసాద్, జగన్నాథ్ (సుప్రజ తమ్ముడు)సుప్రజ లు వెంకట సుబ్బయ్య ను చంపాలని నిర్ణయించుకుని రెండు వేట కొడవళు తీసుకుని 30.12.2014 డిసెంబర్ 30న సాయంత్రం మైదుకూరు సమీపంలోని ముదిరెడ్డిపల్లి పొలాల్లోని హతుడి గెస్ట్ హౌస్ కి వచ్చి వేటకొడవళ్లతో దారుణంగా నరికి చంపారు. తోటమాలి జి.మహేష్ ఫిర్యాదు మేరకు మైదుకూరు పి.ఎస్ లో అప్పటి అర్బన్ సి.ఐ వై.వెంకటేశ్వర్లు కేసు నమోదు చేసి నిందితులను అరెస్ట్ చేసి ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. కేసును పర్యవేక్షిస్తూ సరైన సమయంలో సాక్షులను కోర్టు హాజరుపరిచి ముద్దాయిలకు శిక్ష పడేలా కృషి చేసిన ప్రస్తుత మైదుకూరు అర్బన్ సి.ఐ సయ్యద్ హషం, ప్రొద్దుటూరు రూరల్ పి.ఎస్ కోర్టు మానిటరింగ్ సెల్ హెడ్ కానిస్టేబుల్ ఏ.నాగరాజు , మైదుకూరు ప్రాసెస్ కానిస్టేబుల్ బి.రాజశేఖర్ లు కృషి చేశారు. ప్రాసిక్యూషన్ తరపున అడిషనల్ పి.పి బి.రాంప్రసాద్ రెడ్డి బలమైన వాదనలతో నిందితులకు శిక్ష పడేలా కృషి చేశారు. సాక్ష్యాధారాలతో నేరం రుజువు చేసి శిక్ష పడేలా కృషి చేసిన పోలీస్ అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్.పి వి.హర్షవర్ధన్ రాజు అభినందించారు.

క్యాన్సర్‌ను జయిద్దాం

(మొదటి పేజీ తరువాయి) సంప్రదించి వ్యాధి నిర్ధారణ చేయించుకుంటే అప్పటికే వ్యాధి ముదిరిపోయి పూర్తిగా నయం చేసే అవకాశాలు తక్కువగా ఉంటాయని పేర్కొన్నారు. అదనపు ఎస్.పి (ఏ.ఆర్) శ్రీ ఎస్.ఎస్.వి కృష్ణారావు గారు మాట్లాడుతూ మహిళా సిబ్బంది, హోమ్ గార్డులు, డి.పి.ఓ సిబ్బంది, వారి కుటుంబాల్లోని మహిళలు అందరూ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మూడు రోజుల పాటు(24, 25, 26 తేదీల్లో) ఈ క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించనున్నారన్నారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన 'బ్లూ బస్' లో ఈ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తారన్నారు. మణిపాల్ ఆస్పత్రి రేడియేషనల్ అంకాలజిస్ట్ స్పెషలిస్ట్ వైద్యులు శ్రీమతి డా. శ్రీదివ్య మాట్లాడుతూ కొన్ని క్యాన్సర్లు వంశపారంపర్యంగా వచ్చే అవకాశం ఉందన్నారు. మహిళలు తరచుగా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కడప ఇంచార్జ్ డి.ఎస్.పి రమాకాంత్, ఏ.ఆర్ డి.ఎస్.పి మురళీధర్, జిల్లా పోలీస్ సంక్షేమ ఆస్పత్రి వైద్యురాలు డా.మేరీ సుజాత, ఆర్.ఐ లు ఆనంద్, టైటస్, శ్రీశైల రెడ్డి, వీరేష్, మహిళా ఎస్.ఐ లు పావని, నస్రీన్, పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్, మణిపాల్ ఆస్పత్రి క్యాంప్ కో-ఆర్డినేటర్ ఏ.వినోద్ కుమార్, మహిళా కానిస్టేబుళ్లు లక్ష్మీదేవి, మాధవీలత, కృష్ణవేణి, మహిళా పోలీస్, హోమ్ గార్డులు,

మిట్స్ ప్రొఫెసర్ శివయ్యకు అంతర్జాతీయ స్థాయి గుర్తింపు

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె సమీపం లో గల మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, మదనపల్లె కళా శాల లో మెకానికల్ ఇంజనీరింగ్ విభాగము లో ప్రొఫెసర్ గా పనిచేస్తున్న డాక్టర్ శివ య్య కు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ అన్నారు. 2024 సంవత్సరానికి గానూ స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ ప్రపంచంలోని టాప్ 2% సైంటిస్టుల జాబితాలో ప్రొఫెసర్ శివయ్య కు గుర్తింపు లభించిం దని ఆయన అన్నారు. పరిశోధన రంగం లో చేసిన కృషికి గాను ఈ ఘనత సాధించినట్లు ఆయన అన్నారు. ప్రొఫెసర్ శివయ్య ను కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ యెన్. విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల,కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్, డాక్టర్ తులసీరామ్ నాయుడు, అధ్యాపకులు , విద్యా ర్థులు అభినందనలు తెలియజేసారు.

ఘనంగా ఎన్ఎస్ఎస్ దినోత్సవం

విశాలాంధ్ర-మదనపల్లె: స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళా శాలలో మంగళ వారం ఎన్ఎస్ఎస్ దినోత్సవం ప్రిన్సిపాల్ గోపతి బాలకృష్ణమూర్తి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నేటి యువత దేశం పట్ల సేవాభావం కలిగి ఉండాలని అన్నారు. ఎన్ఎస్ఎస్ యొక్క ఉద్దేశం నాట్ మీ బట్ యు. సమాజ సేవలో ప్రతి యువత బాధ్యతతో మెలగాలి, అంతేకాకుండా కళా శాల పరిసరాలు పరిశుభ్రత పాటిం చాలని తెలియజేశారు. కళా శాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సేగు రెడ్డప్పరెడ్డి మాట్లాడుతూ నేటి యువత దేశానికి భవిత అని అను శక్తి కంటే యువశక్తి శక్తివంతమైనదని యువత తలుచుకుంటే ఏమైనా చేయగలరన్నారు. దేశ పర్యావరణ రక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ ప్రతిజ్ఞ చేయాలని తెలిపారు. కళాశాలలో సీనియర్ అధ్యాపకురాలు శివపార్వతి దేవి మాట్లాడుతూ విద్యార్థులు సేవా నిరతి కలిగి ఉండాలని క్రమశిక్షణ తో మెలగాలన్నారు. అనంతరం కళాశాల విద్యార్థులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఎన్ ఎస్ ఎస్ డే ర్యాలీ నిర్వహించారు.

హెచ్ఐవిపై అవగాహన కలిగి ఉండాలి

విశాలాంధ్ర-గాలివీడు:హెచ్ఐవి పట్ల అవగాహన కలిగి ఉండి ,ఎయిడ్స్ రహిత సమాజం కోసం ప్రతీ ఒక్కరు కృషి చేయ్యాలని ప్రిన్సిపల్ జయచంద్ర రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం పిసిఎస్ ఎస్-టీబి ఎన్జీఓ ఆధ్వర్యంలో స్థానిక ఆర్.ఆర్ డిగ్రీ కళాశాల నందు ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు "మీకు తెలుసా" కార్యక్రమం ద్వారా ఎయిడ్స్ పై విద్యార్థులలో అవగాహన కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి ఎలా వ్యాపిస్తుంది,ఎయిడ్స్ వ్యాధి రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి తదితర అంశాలను ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో పి సి ఎస్ ఎస్ ప్రాజెక్ట్ మేనేజర్ టి.స్వాతి, సిబ్బంది,కిరణ్ కుమారీ పాల్గొన్నారు.

హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసిన రెవెన్యూ అధికారులు

విశాలాంధ్ర - బద్వేలు : బద్వేల్ మండలం తిప్పనపల్లి రెవెన్యూ గ్రామ పొలం సర్వే నెంబర్ 1 నందు 20.60 ఎకరములు విస్తీర్ణం వంక పొరంబోకు ప్రభుత్వభూమి నందు తహశీల్దార్ ఉత్తర్వులు మేరకు మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ,విలేజ్ సర్వేయర్ మరియు గ్రామ రెవెన్యూ అధికారులు హెచ్చరిక బోర్డు నాటించడం జరిగినది.

ఎలక్ట్రికల్ ఏఈలుగా బాధ్యతలు చేపట్టిన చిన్నయ్య, శివ

విశాలాంధ్ర-అట్లూరు: బద్వేల్ పట్టణం అర్బన్ రూరల్ ఎలక్ట్రికల్ ఏఈ లుగా చిన్న య్య, శివ లు బాధ్యతలు చేపట్టా రు. బద్వేల్ రూరల్ ఎలక్ట్రికల్ ఇన్చార్జి ఏఈగా పనిచేస్తున్న చిన్నయ్య, అర్బన్ ఏఈగా బదిలీపై రాగా, పోరుమామిళ్ల ఎస్ పి ఎం ఇన్చార్జి ఏఈగ పనిచేస్తున్న శివ బదిలీపై బద్వేల్ రూరల్ ఏఈగా బాధ్యతలు చేపట్టారు. సందర్భంగా వారు ఇరువురు మాట్లాడుతూ విద్యుత్ సమస్యలపై ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే సత్వరమే పరిష్కరం చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

లక్కిరెడ్డిపల్లెను కరువు మండలంగా ప్రకటించాలి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె : మండల వ్యాప్తంగా తీవ్రమైన కరువు చాయలు అలుముకున్నాయని సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు అన్నారు. మంగళవారం సిపిఐ ఆధ్వర్యంలో చౌటపల్లి గ్రామ పరిధిలోని వెంకటసుబ్బయ్య సెల్లు శ్రీనివాసుల ఎండిన వేరుశనగ పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లక్కిరెడ్డిపల్లి మండల వ్యాప్తంగా ఇప్పటికే దాదాపు 1926 ఎకరాలలో వేరుశనగ పూర్తిగా ఎండిపోయి రైతుకు తీవ్ర నష్టాన్ని కలిగించిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఎండిపోయిన ప్రతి వేరుశనగ రైతుకు ఎకరాకు 25 వేల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు జి శ్రీనివాసులు రైతులు పాల్గొన్నారు.

'పొలం పిలుస్తోంది' సద్వినియోగం చేసుకోవాలి



విశాలాంధ్ర - వేముల : మంగళవారం పొలం పిలు స్తోంది కార్యక్రమంలో భాగం గా వేముల మండ లంలోని దుగ్గనగారి పల్లి, చాగలేరు గ్రామాలలో స్థానిక మండల వ్యవసాయ అధికారి చెన్నారెడ్డి ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మరియు అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు. రైతు పొలాల క్షేత్ర సందర్శన గ్రామ సభలు నిర్వహించడం జరిగింది. అదేవిధంగా రైతులకు నాణ్యమైన అధిక దిగులు సాధించే దిశగా వ్యవసాయ సలహాలు సూచనలతో పాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తూ అధిక దిగుబడులు సాధించేందుకు కావలసిన సూచనలు ఇవ్వడం జరిగింది. పాడి పరిశ్రమను ప్రోత్సహించే దిశగా మహిళా రైతు ఎం లక్ష్మీదేవి నెలకు 40000 చొప్పున పాడి పరిశ్రమ ద్వారా ఆదాయం పొందుతున్నారు. అందులో భాగంగా పశువులకు వేసే గడ్డి వృధా కాకుండా పూర్తిగా ఉపయోగించు కునే దిశగా గడ్డి కోసే యంత్రం ద్వారా మిగిలిన రైతులకు డెమో ద్వారా చూపించడం జరిగింది. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా శాస్త్రీయ పరిజ్ఞానాన్ని ఉపయోగించు కొని అధునాతనమైన వ్యవసాయ పనిముట్ల ద్వారా అధిక దిగుబడులు సాధించాలన్నారు. వ్యవసాయ అధికారి వి. చెన్నా రెడ్డి మాట్లాడుతూ పొద్దుతిరుగుడు మినికిట్స్ మండలానికి 400 పాకెట్స్(ఒక్కొక్కటి 2కేజీలు) మంజూరు అయ్యాయని వీటిని పూర్తి ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అలాగే 80శాతం సబ్సిడీతో ఉలవలు, ఉద్దులు (బ్లాక్‌గ్రామ్) విత్తనాలను అందిస్తున్నట్లు తెలిపారు. ఇవి తీసుకొన్న రైతులకు సబ్సిడీ శనగలు ఇవ్వబడవు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అనుబంధ శాఖ అధికారులు, రైతులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతు సేవ కేంద్రం సహాయకులు పాల్గొన్నారు.

ఔషధ మొక్కల పెంపకంపై అవగాహన

విశాలాంధ్ర-సిద్దవటం : చెట్లు మన సమాజాన్ని ఆరోగ్యవం తంగా, అందంగా, నివాసయోగ్యంగా, చేస్తాయని, ఎగువపేట, సిద్దవటం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యులు, శ్రీ ఎం. శ్రీరాములు అన్నారు. ఏకలవ్య ఫౌండే షన్, మరియు షిరిడి సాయి ఎలక్ట్రికల్స్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఔషధ గుణాలున్న మొక్కల్ని ఇంట్లో పెంచడం ద్వారా మన ఇంట్లో సంప్రదా య వ్యాధులకు తక్షణమే చికిత్స అందిం చవచ్చని అన్నా రు. ముఖ్య అతిథిగా హాజరైన వృక్షశాస్త్ర అధ్యాపకులు డాక్టర్ హరి కొండయ్య మాట్లాడుతూ, ఔషధ గుణాలున్న మొక్కల్ని పెంచడం ద్వారా సృజ నాత్మకమైన సంతృప్తి విద్యార్థుల్లో కలుగుతుందని అన్నా రు. సెప్టెంబర్ నెలలో విద్యార్థులు తయారు చేసిన ప్రాజె క్టులను పరిశీలించి, విద్యార్థులకు బహుమతులను అంద జేశారు.

ఆధునిక వ్యవసాయంపై రైతులకు అవగాహన

విశాలాంధ్ర - చెన్నూరు : రైతులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కలిగి ఉండాలని మండల వ్యవసాయ అధికారి ని శ్రీదేవి పేర్కొన్నారు మంగళవారం మండలంలోని రాచ్చిన్నాయ పల్లి మరియు రామనపల్లి గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యవసాయం మరియు అనుబంధ శాఖల అధికారులతో గ్రామంలో పంటల సాగుపై రైతులతో చర్చించడం జరిగినది. రైతుల కు ఆధునిక వ్యవసాయ సాంకేతిక సమాచార పరిజ్ఞానాన్ని చేరువ చేయడం.ఉద్యాన శాఖ పశువైద్య శాఖ, డ్రిప్పు స్ప్రింక్లర్ల పథకాలు పై అవగాహన కల్పించడం, తక్కువ పెట్టుబడి అధిక ఉత్పత్తి ఎక్కువ నికరాదాయం దిశగా ప్రోత్సహించడం వంటి అంశాలపై రైతులకు వివరించడం జరిగినది. . ఏపీసీఎన్ఎఫ్ ప్రకృతి వ్యవసాయం ఎల్2 కే.వెంకటయ్య జీవామృతం తయారీ విధానం దాని ఉపయోగాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యు సునీల్ వీఏఏ,ఏపీసీఎన్ఎఫ్ సిబ్బంది పూజిత రమణమ్మ రైతులు పాల్గొన్నారు.

ముగిసిన వ్యక్తిత్వ వికాస కార్యక్రమం

విశాలాంధ్ర - రాజంపేట: అన్నమాచార్య యూనివర్సిటీ లో బిటెక్ మొదటి సంవత్సరం విద్యార్ధుల కోసం నటుడు, డైరెక్టర్ మరియు ట్రైనర్ కెవి ప్రదీప్ నిర్వహించిన వ్యక్తిత్వ వికాస కార్యక్ర మం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమం విద్యార్ధి దశలో సృజనాత్మకత, నైపుణ్యాలు మరియు జ్ఞానాన్ని మెరుగుపరుచుకోవడం ద్వారా భవిష్య త్తులో ఉపయోగపడే అంశాలను ప్రస్తావించారు. నాయక త్వ లక్షణాలు, కమ్యూనికేషన్ నైపుణ్యాలు మరియు ఏకా గ్ర త వంటి ముఖ్యమైన అంశాలను చర్చించారు. యూని వర్సి టీ చాన్సలర్ డాక్టర్ చొప్పా గంగిరెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ఎంవి నారాయణ, వైస్ చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి, యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎన్ మల్లికార్జున రావు,డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్ డాక్టర్ ఎం సుబ్బారావు, హెచ్ అండ్ఎస్ విభాగాధిపతి డాక్టర్ బి బాలనాగేంద్ర ప్రసాద్, డీన్స్, వివిధ విభాగాల హెచ్ఓడీలు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

సమగ్ర యాజమాన్యంతోనే అధిక దిగుబడి

విశాలాంధ్ర-లింగాల: సమగ్ర యాజమాన్య పద్ధతల ద్వారా అధిక దిగుబడి సాధించవచ్చని వ్యవసాయాధికారి రమేష్ అన్నారు. మండలంలోని లింగాల లోపట్నూతల గ్రామాలల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్ర మంలో భాగంగా వేరుశనగ పంటను పరిశీలించారు. అలాగే జీవామృతం తయారు చేసే విధానాన్ని తయారు చేసి చూపించారు. కార్యక్రమంలో పశువైద్యాధికారి మంగేష్, ఏఈఓ రాణి, ప్రకృతి వ్యవసాయాధికారి భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిరంతరం శ్రమిస్తున్న చంద్రబాబు కృషిని గమనించాలి: బిటెక్ రవి

విశాలాంధ్ర- పులివెందుల: ప్రజా సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు కృషిని ప్రతి ఒక్కరూ గమనించాలని పులివెందుల అసెంబ్లీ టీడీపీ ఇన్చార్జి బిటెక్ రవి పేర్కొన్నారు. పట్టణంలోని గిరిగుట్ట అరవింద స్కూల్ ఆవరణలో మంగళవారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి తేడా ఏమిటో మీరే ఆలోచించుకోవాలని ఎవరు మేలు చేశారు ఎవరు మేలు చేస్తున్నది గమనించాలన్నారు. గత ప్రభుత్వము మూడు వేల నుండి 250 రూపాయలు చొప్పున సంవత్సరానికి ఇస్తుంటే ఈ ఎన్డీఏ ప్రభుత్వం వచ్చిన వెంటనే 4000 రూపాయలు పింఛన్ దారులకు ఇచ్చారు. దీపావళికి మూడు సిలిండర్ల తరపున ప్రజలకు ఇచ్చేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉంది. ఉచిత బస్సు ప్రయా ణం కొరకు సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తుందన్నది. ఆయా వార్డుల్లో ఉన్న తెలుగుదేశం నాయకులను సహకారం తీసుకొని ప్రభుత్వ కరపత్రాలను ఇంటింటికి వెళ్లి ఇచ్చి ప్రభుత్వ పనితీరును వివరించాలన్నారు. కమిషనర్ రాముడు పులివెందుల పట్టణ మాజీ అధ్యక్షుడు మద్దురు వెంకట రామిరెడ్డి, బిజెపి నాయకులు శశిభూషణ్ రెడ్డి, నగరిగుట్ట తెలుగుదేశం నాయకులునల్లగారి భాస్కర్ రెడ్డి,పట్టణ మైనారిటీ అధ్యక్షులు మహబూబ్ బాషా మాజీ కౌన్సిలర్ నాగరాజు మాజీ రంగనాయకుల దేవస్థానం చైర్మన్ ఉన్నతి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వాస్తవాలను రాయాలి: వైయస్సార్సీపి నాయకుల ప్రలోభాలకు లొంగకుండా వార్తలను వాస్తవ రూపంలో రాయాలని బిటెక్ రవి కోరారు. గతంలో వారు చేసిన దాష్టీకాలను మాకు అంటగడుతున్నారని వారి యెల్లో మీడియాలో ప్రచరిస్తున్నారని ఇది మీడియా ప్రతినిధులు అంతా గమనించాలన్నారు. మేము అందరికీ న్యాయం చేయాలని తపనతో సహాయపడటానికి ముందుకు వెళ న్నామన్నారు. వైసిపి నాయకులు వారు ఈర్షతో నిజాన్ని ఒక అబద్ధంతో ప్రజల దృష్టిని మరలిస్తున్నారని ఈ ప్రజలందరూ గమనించాలని ప్రజలకు మీడియా వారు తెలియజేసేటట్లు విలేకరులను కోరారు

అంకెవానిపల్లెలో: లింగాల మండలం అంకెవానిపల్లె గ్రామంలో మంగళవారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మహేశ్వరరెడ్డి గ్రామం లో టీడీపీ సంక్షేమ పథకాలకు సంబంధించిన కరపత్రాలను ఆయన ఇంటింటికి పంపిణీ చేశారు. వందరోజుల పాలన లో ఎన్డీయే కూటమి ప్రభుత్వం సాధించిన వివరాలను ఆయన ప్రజలకు వివరించారు.

నందిపల్లిలో: మండలంలోని నందిపల్లెలో ఇది మంచి ప్రభుత్వం కార్య క్రమం నిర్వహిం చారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొట్టమొదటి సారిగా వేంపల్లి కు వస్తున్న తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్ శ్రీనివాసులు రెడ్డి, పులివెందుల నియోజకవర్గం ఇన్చార్జి మాజీ ఎమ్మెల్సీ మా రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి విచ్చేసిన సందర్భంగా వేంపల్లి ఎన్టీఆర్ కూడలియందు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ ఎస్ఎండి షబ్బీర్, ఎల్విఆర్ భాస్కర్ రెడ్డిలు టపాసులు పేల్చి వారిని సాగర స్వాగతం పలికి పూలమాలలు సన్మానించారు తదనం తరం నందిపల్లెలోని మా మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో వేంపల్లి చక్రాయపేట మండ లాల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

భారత్‌లో జమిలీ ఎన్నికలు సాధ్యం కాదు: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లి: భిన్నత్వంలో ఏకత్వం గల సమాఖ్య వ్యవస్థ కొనసా గుతున్న భారతదేశంలో జమిలీ ఎన్నిక లు నిర్వహించడం సాధ్యం కాదని, అవశ్యకత లేదని రాజ్యసభ మాజీ సభ్యులు, ఏపీ కాంగ్రెస్ మీడియా కమి టీ చైర్మన్ డా! ఎన్. తులసీ రెడ్డి పేర్కొన్నారు. ఈనెల 24వ తేదీన జనచైతన్య వేదిక ఆధ్వర్యంలో జమిలీ ఎన్నికలు అవసరమా? సాధ్యమా? అనే అంశంపై జరిగిన చర్చా గోష్టికి జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లం రెడ్డి లక్ష్మణరెడ్డి అధ్యక్షత వహించారు. డా! ఎన్.తులసీ రెడ్డి ప్రసంగిస్తూ జమిలీ ఎన్నికలు నియంతృ త్వానికి దారి తీస్తుందని, స్థానిక సమస్యల ప్రాధాన్యతలు తగ్గుతాయని, అవినీతి తారా స్థాయికి చేరుతుందని వివరిం చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఐదు సంవత్సరాలలో 500 లక్షల కోట్లు బడ్జెట్లలో వ్యయం చేస్తుంటే అందులో ఎన్నికల కోసం 10 వేల కోట్లు అనేది కేవలం 0.01 శాతం మాత్రమే అని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం గత దశాబ్ద కాలంగా ఎన్ఫోర్స్మెం ట్ డైరెక్టరేట్ ,సిబిఐ, ఇన్కామ్ టాక్స్ వ్యవస్థల ను రాష్ట్రాలలో ప్రభుత్వ ప్రతిపక్ష నేతలపై ప్రయోగించి తమ వైపుకు తిప్పుకుంటున్నారని వివరించారు. జమిలీ ఎన్నికలకు వ్యతిరేకంగా ప్రజాభిప్రాయాన్ని కూడ గట్టడానికి ప్రజా చైతన్య సదస్సులను రాష్ట్రవ్యాప్తంగా జన చైతన్య వేదిక నిర్వహిస్తుందని ప్రకటించారు. చర్చా గోష్టిలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, ప్రముఖ విద్యావేత్త మేకల రవీంద్రబాబు, రాజ్యాంగ చర్చా వేదిక కన్వీనర్ అవధానుల హరి, నేస్తం సహ వ్యవస్థాపకులు టి. ధనుంజయ రెడ్డి, దళిత బహుజన ఫ్రంట్ వ్యవస్థాపకులు కొరివి వినయ్ కుమార్ ప్రసంగించారు.

కేఎస్ఆర్ఎం కళాశాలలో రక్త నమూనా పరీక్షలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఎన్ఎస్ఎస్ ఫౌండేష న్ డే సందర్భంగా కె యస్ ఆర్ ఎం ఇంజినీరింగ్ కళాశాలలో బోగా పార్వతమ్మ బ్లడ్ బ్యాంక్ వారి సంయుక్త ఆధ్వర్యంలో రక్త నమూనా నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. మంగళవారం ప్రిన్సిపల్ డాక్టర్ వివిఎస్ మూర్తి తో పాటు విద్యార్థులు తమ రక్త నమూనాలను అందించారు. రక్త మార్పిడి ప్రాణాలను కాపాడుతుంది, మెరుగుపరుస్తుంది, అత్యవసర పరిస్థితులలో సురక్షితమైన రక్తం అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థినీ, విద్యార్థులు, స్థానిక ప్రజల లో అవగాహన కల్పించారు. రక్త పరీక్ష, ప్రాసెసింగ్,నిల్వ పంపిణీకి సంబంధించి అన్ని రకాల పరీక్షలు నిర్వహిం చారు.కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వివిఎస్ మూర్తి మాట్లా డుతూ రక్తం, రక్త ఉత్పత్తుల నాణ్యత, భద్రతలో ప్రమాణా లు, స్థిరత్వం, ఏకరీతి అమలును ప్రోత్సహించడానికి జాతీయ రక్త వ్యవస్థ జాతీయ రక్త విధానం అమల్లోకి రావాలని కోరారు. కాలేజ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి అందర్నీ అభినందించారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ టీ.ఎన్.ప్రసాద్, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ ప్రేమ్ కుమార్, కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగాధిపతి సురేష్ బాబు, హెచ్ఎస్ విభాగాధిపతి డాక్టర్ పి. నరేష్ కుమార్ రెడ్డి, డాక్టర్ వి. రామ చంద్రా రెడ్డి పాల్గొన్నారు. 1000 పైగా రక్త పరీక్షలు నిర్వహించారు.

మాతృమరణాలపై కలెక్టర్ సమీక్ష

(మొదటి పేజీ తరువాయి) మాతృ మరణములు జరగకుండా చర్యలు తీసు కోవాలని తెలిపారు. ఈ సమీక్ష సమావేశం నందు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కే. నాగరాజు , డాక్టర్ ఉమా మహేశ్వర కుమార్ డి.ఐ.ఓ గారు, డాక్టర్ హిమదేవి డి.సి.హెచ్.ఎస్ గారు, డాక్టర్ లక్ష్మీ సుశీల స్త్రీల వ్యాధి నిపుణుల విభాగాధిపతి, డాక్టర్ రమాదేవి రిమ్స్ సూపరింటెండెంట్, శ్రీ లక్ష్మీ పి.డి. ఐ.సి.డి. ఎస్ గారు, డాక్టర్ యాద వేంద్రారెడ్డి, డాక్టర్ సునీల్, డాక్టర్ శ్రీవాణి, సురేంద్ర కుమార్ 108 జిల్లా కోఆర్డినేటర్, పైన పేర్కొన్న సం బంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు, ప్రైవేట్ నర్సింగ్ హోమ్స్ యందు చికిత్స చేసిన వైద్యులు, ఆరో గ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్త లు, మరియు చనిపోయిన వారి బంధువులు హాజరయ్యారు.

పోలం పిలుస్తోంది కార్యక్రమం

విశాలాంధ్ర-రామాపురం: మండలంలోని గోపగుడిపల్లి, కల్పనాయని చెరువు రైతు సేవా కేంద్రం పరిధిలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని ఏవో నాగమణి ఆధ్వర్యంలో నిర్వ హించారు. కార్యక్రమంలో భాగంగా వరి, వేరుశనగ పంట పొలాలు సందర్శించడం జరిగింది. అనంతరం కృషి విజ్ఞాన కంద్రం శాస్త్రవేత్త మాసన మాట్లాడుతూ కూరగాయల పంట ల్లో సస్యరక్షణ చర్యలు జీవన ఎరువులు వాడకం గురించి ఆయన రైతులకు వివా రించారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధి కారి ప్రవీణ్ కుమార్ రెడ్డి, వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి సుచిత్ర .కెవికె ఊటు కూరు శాస్త్రవేత్త కే. మాసన, గ్రామ నాయకులు సిబ్బంది బండారు శ్రీకాంత్ .వీణా వాణి. రైతులు. పాల్గొన్నారు.

దోమ కాటు -ఆరోగ్యానికి చేటు

విశాలాంధ్ర-పులివెందుల: పట్టణ పరిధి లోని బాకరాపురంలో మంగళవారం ఇంటింటా ఫీవర్ సర్వే, లార్వా సర్వే నిర్వహించి, నిల్వలున్న నీటిలో అబేట్ పిచికారి చేసి, ప్రజలకు మలేరియా, డెంగ్యూ వ్యాధుల గురించి అవగాహన కల్పించడమైనది. ఈ కార్యక్రమములో సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లడుతూ ఆరోగ్య కార్యకర్తలు ప్రతి గ్రామాన్ని సందర్శించి జ్వరం ఉన్న వారికి రక్తపుతల సేకరించి వారానికి మూడు సార్లు ల్యాబ్ కు అందజేయాలి అని ఎవ్వరికైనా మలేరియా నిర్ధారణ అయితే వెంటనే చికత్స అందించి మలేరియా వచ్చిన వ్యక్తి గ్రామములో ఫీవర్ సర్వే, లార్వా సర్వే చేసి గ్రామములోని ప్రజలందరికీ రక్తపరీక్షలు చేయడం జరుగుతుంది అని సిద్దయ్య అన్నారు. ఈ కార్యక్రమములో ఆరోగ్య కార్యకర్త శు భహాన్ బీ, ఆశా కార్యకర్తలు సులోచన, హుసేన్ బీ పాల్గొన్నారు.

చెడుఅలవాట్లను దరిదాపుల్లోకి రానివ్వద్దు

విశాలాంధ్ర- కడప వైవీయూ : విశ్వవిద్యాలయం లో విద్యనభ్యసించే విద్యార్థులు ప్రపంచ జ్ఞానాన్ని ప్రోది చేసుకొని ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సీనియర్ సివిల్ జడ్జి బాబా ఫక్రుద్దీన్ అన్నారు. 'మాదకద్రవ్యా లు- నిర్మూలన' పక్షోత్సవాల ముగింపు సభ యోగి వేమన విశ్వవిద్యాలయంలో ఎన్ఎస్ఎస్, ఎన్జీవోల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటీ సీనియర్ సివిల్ జడ్జి బాబా ఫక్రుద్దీన్ ప్రసంగిస్తూ మత్తును కలిగించే పదార్థాల జోలికి వెళ్లకూడదని ఎన్ డి పి ఎస్ యాక్ట్ గురించి వివరించారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు దగ్గర ఉన్న మూడు సంవత్సరాలు జైలు, లక్ష రూపాయలు జరిమానా ఉంటుందని గుర్తు చేశారు. డ్రగ్ ఎరాడికేషన్‌లో యువత పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. క్రమశిక్షణతో చదివే చదువులు ఉన్నత స్థితికి తీసుకెళ్తాయని బోధించారు. ఈ సందర్భంగా పక్షం రోజులుగా మాదక ద్రవ్యాల నిర్మూలన చైతన్య కార్యక్రమంలో పనిచేసిన ఎన్జీవోలను సత్కరించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కే కృష్ణారెడ్డి , ప్రిన్సిపల్ ఆచార్య ఎస్. రఘునాథరెడ్డి, రమ మైండ్ క్లినిక్ వ్యవస్థాపకులు డా. డాక్టర్ వెంకట్రామ్, నెహ్రూ యువ కేంద్రం యూత్ ఆఫీసర్ కే మణికంఠ, ఎన్ఎస్ఎస్ వై వి యు సమన్వయకర్త డాక్టర్ ఎన్ వెంకట్రామి రెడ్డి యూనియన్ బ్యాంక్ రీజినల్ హెడ్ లక్ష్మీ తులసి స్వచ్ఛంద సేవ ప్రతినిధులు జూటూరు విజయ్ కుమార్ శూలం లక్ష్మీదేవి ,వసంత్, శివశంకర్, వేణుగోపాల్,ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.

.. సమస్యలు వెంటనే పరిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి) కారణమని అన్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారి ఆశాల సమస్యల పట్ల శ్రద్ధ వహించి స్థానిక సెంటర్లలో ఆశాలపైన జరుగుతున్నటువంటి వేధింపులను ఆపాలని ఆశాలకు అధికారులు ఇచ్చిన మెమోలను తక్షణము ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. వినతి పత్రాలకు ఎలాంటి రసీదులు ఇవ్వకుండా వినతి పత్రాలు స్వీకరించటం సరైనటువంటిది కాదని ఇచ్చిన వినతులకు తగు న్యాయం చేయాలని న్యాయం చేయని పక్షంలో అక్టోబర్ మొదటివారం నుండి ఉద్యమానికి శ్రీకారం చుడతామని తెలిపారు. ఈ గ్రీవెన్స్ సమావేశమునకు ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి కెసి బాదుల్లా, నగర అధ్యక్షులు పి. సుబ్బారాయుడు, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి కే మునయ్య ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి సి.అమ్ములు, జిల్లా ఉపాధ్యక్షులు శోభారాణి, పెద్ద అనసూయ, వరలక్ష్మి, నారాయణమ్మ,బాల గంగమ్మ, సరళ, కుమారి,ముకుంద,పెద్ద ఎత్తున ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

నగరాన్ని అభివృద్ధి చేస్తాం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : నగరాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని కడప నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవి పేర్కొన్నారు. మంగళవారం అధికారులతో రివ్యూ అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. నగరంలో అభివృద్ధి, పెండింగ్ పనుల పై కమిషనర్, వివిధ విభాగాల అధికారులతో సమీక్షిం చామని తెలిపారు. బుగ్గ వంక పనుల పురోగతిపై చర్చించా మన్నారు. మంచినీటి సమస్యను తీర్చేం దుకు బ్రహ్మా సాగర్ నుంచి కడప నగరానికి నీటిని తీసుకుని వచ్చేందుకు అవసర మైన భూసేకరణ ఇతర పనులపై ఆరా తీసినట్లు పేర్కొన్నారు. నగరంలో ఎలక్ట్రిసిటీ వైర్లు ఇష్టానుసారంగా ఉన్నాయని, దీనిపై ఎలక్ట్రిసిటీ అధికారులతో సమీక్షించి ఎటువంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకోవాలని విద్యుత్ అధికారులను ఆదేశించామని చెప్పారు. నగరంలో చిన్నపాటి వర్షానికే రోడ్లు జలమయం అవుతున్నాయని, ప్రజలకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. సమావేశంలో కమిషనర్ వై. ఓ. నందన్ పాల్గొన్నారు.

యర్రగుంట్ల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

- సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత- నీరు, విద్యుత్, వీధి దీపాలపై చర్చ

- పరిష్కరించిన వాటిపై వివరణ- మౌలిక వసతుల కల్పనకు కృషి: ఎమ్మెల్యే ఆది ఉద్ఘాటన

విశాలాంధ్ర-యర్రగుంట్ల : సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పన సాధ్యమవుతుందని స్థానిక ఎమ్మెల్యే చదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డి ఉద్ఘాటించారు. మంగళవారం చైర్మన్ మూలె హర్షవర్ధన్‌రెడ్డి అధ్యక్షతన కౌన్సిల్ అత్యవసర సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఆదినారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రధానంగా తాగునీరు, విద్యుత్, మురుగు కాలువలు, వీధిదీపాలు వంటి వాటిపై దృష్టి సారించామని వివరించారు. గత ప్రభుత్వ హయాంలో ఎర్రగుంట్ల పట్టణం అభివృద్ధి విషయంలో వివక్షతకు గురైందని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. గత సమావేశంలో సభ్యులు సభలో ప్రస్తావిం చిన పలు అంశాలను పరిష్కరించిన నేపథ్యంలో వాటి వివరాలను ఏఈ సురేష్ బాబు తెలియజేశారు. పలు వార్డులలో నీటి సమస్య పరిష్కారం కావడం పట్ల కౌన్సిలర్లు హర్షం వ్యక్తం చేశారు. కొన్ని పనులు టెండర్ల ప్రక్రియలో ఉన్నాయని ఏఈ వివరించారు. ఈ సందర్భంగా కొందరు సభ్యులు సిమెంటు రోడ్లు, డ్రైనేజీ కాలువల నిర్మాణం అంశాలను ప్రస్తావించగా నిర్దిష్ట గడువులోపు పరిష్కరించాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ఎర్రగుంట్ల పురపాలికలో నిధుల కొరత లేదని ప్రత్యేక నిధులతో పాటు సాధారణ నిధులు కూడా అందుబాటులో ఉన్నాయని ఎమ్మెల్యే ఆది వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో పాటు డీఎంఎఫ్, సీఎస్ఆర్, కుడా, స్టాంపు రిజిస్ట్రేషన్ కింద సమ కూరే నిధులు కూడా అందుబాటులోకి వచ్చాయని ఆయన తెలియజేశారు. ఎర్రగుంట్ల ఐసీఎల్ సిమెంటు పరిశ్రమ యాజమాన్యం మారబోతున్న నేపథ్యంలో మరికొంత మొత్తం నిధులు సమకూరే అవకాశం ఉందని తెలియజేశారు.ప్రభుత్వ చౌకదుకాణాల సంఖ్య పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో కార్డుదారులకు మరింత సౌకర్యం కలుగుతుందన్నారు. నియోజకవర్గ పరిధిలోని కన్నెతీర్థం సమీపంలో ఉక్కు పరిశ్రమ నిర్మాణం జరుగనున్న నేపథ్యంలో నిరుద్యోగ యువతకు ఉపాధి లభిస్తుందన్నారు. ఈ ప్రాంతంలో జాతీయ రహదారుల నిర్మాణం కూడా జరుగబోతోందని ఎమ్మెల్యే వివరించారు. గత ప్రభుత్వ హయాంలో అన్ని వ్యవస్థలను నాశనం చేశారని గుర్తుచేస్తూ వైసీపీ పతనావస్థకు చేరుకుందని ఎద్దేవా చేశారు.రాజకీయాలకు అతీతంగా కలిసిమెలిసి బాధ్యతతో వ్యవహరించడం ద్వారా అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే గుర్తుచేశారు. గతానికి భిన్నంగా ఎర్రగుంట్ల పట్టణ అభివృద్ధి జరుగుతుందని ఆయన హామీ ఇచ్చారు. సమావేశంలో వైస్ చైర్మన్ జైబున్నిసా, కమిషనర్లు రామకృష్ణ, శేషఫణి, విద్యుత్ ఏఈ ప్రియదర్శన్‌రెడ్డి, పలువురు అధికారులు, సభ్యులు పాల్గొన్నారు.

ప్రజా ప్రభుత్వం టీడీపీతోనే సాధ్యం: పుట్టా

విశాలాంధ్ర - మైదుకూరు : ప్రజా ప్రభుత్వం తెదేపా తో సాధ్యమని ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ మైదుకూరులో 7వ వార్డులో జరిగిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం లో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా తెదేపా పాలన సాగిస్తుందని తెలిపారు. రాయలసీమలో వర్షపాతం తక్కువ ఉన్నప్పటి కీ కేసీ ఆయకట్టుకు నీరు ప్రవహిస్తుందంటే చంద్రబాబు నాయుడు ముందుచూపు అని అన్నారు. సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా పింఛన్లను ఒకేసారి వృద్ధులకు 4000 వికలాంగులకు 6000 పెంచిన ఘనత మన ప్రభుత్వం దే అన్నారు. రాష్ట్రాన్నిముందుకు తీసుకు పోయే బాధ్యత చంద్రబాబు నాయుడు అయితే. మైదుకూరు అన్ని విధాలుగా అభివృద్ధి చేసే బాధ్యత నాది వ్యవసాయ పై ఆధారపడి జీవిస్తున్న మైదుకూరు ప్రజలకు సాగునీటికి తాగునీటికి కష్టాలు పడిన తీరును గత వేసవి కాలంలో మనము చూసాము. మన ప్రభుత్వం అధికారంలోకి రాగానే వర్షాలు పుష్కలం గా పడడంతో మైదుకూరు చుట్టు పక్కల ఉన్న చెరువులను నీటితో నింపి తాగునీటికి సాగునీటికి ఇబ్బంది కలవకుండా చూసాం. మైదుకూరు మున్సిపాలిటీకి సిసి రోడ్లు డ్రైనేజీ లకు 7కోట్ల రూపాయలను అభివృద్ధి చేయడానికి ప్రణాళిక సిద్ధం చేశామని ఆయన తెలియజేశారు. నన్ను ఆదరించి ఎమ్మెల్యే ను చేసిన మైదుకూరు ప్రజలను అన్ని విధాలుగా ఆదుకుంటానని మాటిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి,తాసిల్దార్ రాజ సింహా నరేంద్ర, లక్ష్మీదేవి, ఎంఈఓ పద్మలత, మాజీ గ్రంథాలయ చైర్మన్ ఏపీ రవీంద్ర, పట్టణ అధ్యక్షులు దాసరి బాబు, ధనపాల జగన్, బి ఎన్ శ్రీనివాసులు, బిజెపి నాయకులు మాచనూరు సుబ్బరాయుడు, జనసేన నాయకులు గోశెట్టి చిలుం గారి కృష్ణమూర్తి.నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పెండింగ్ బకాయిల వెంటనే చెల్లించాలి

విశాలాంధ్ర - మైదుకూరు : ఉద్యోగ, ఉపాధ్యాయు లకు చెల్లించాల్సిన బకాయిలు నెలలు, సంవత్సరాల తరబడి చెల్లించకుండా పెండింగ్ లో ఉంచడం తీవ్ర అన్యాయమని ఎస్.టి.యు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఇలియాస్ భాష, సంగమేశ్వం రెడ్డిలు పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం మైదుకూరు లోని ఎంఇవో ఆఫీసు ఆవరణలో ఎస్టీయు రీజనల్ కన్వీనర్ కె.వెంకటేశ్వరరాజు అధ్యక్షతన జరిగిన రీజనల్ సమావేశంలో పాల్గొన్న వారు మాట్లాడుతూ, జడ్పీపిఎఫ్, ఎపిజిఎల్ఐ, సరెండర్ లీవ్,మెడికల్ రీయంబర్స్ మెంట్ తదితర బిల్లుల చెల్లింపులో జరుగుతున్న తీవ్ర జాప్యాన్ని నిరసిస్తున్నామన్నా రు. ఉద్యోగ, ఉపాధ్యాయులు తమ జీతాల నుండి ప్రతి నెలా మినహాయించి, వారి ఖాతాల యందు పొదుపు చేసుకున్న సొమ్మును కూడా,నెలల తరబడి చెల్లించకుండా, ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు. అక్టోబరు చివరిలోగా పెండింగ్ బిల్లులను చెల్లించకపోతే జిల్లాలోని ఖజానా కార్యాలయాల ముట్టడికి పిలుపు నిస్తామన్నారు. సమావేశంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు, పదవీవిరమణ చెందిన ఉపాధ్యా యులకు రీజియన్ పక్షాన ఘన సన్మానం నిర్వహిం చారు. ఈ కార్యక్రమం లో రాష్ట్రకార్యవర్గసభ్యులు శివశంకర్, రమణారెడ్డి, బాలగంగిరెడ్డి, రషీద్ ఖాన్, ఎంఇవోలు పద్మలత, నరహరిశర్మ, సిపియస్ రాష్ట్ర కమిటీ కన్వీనర్ యు.సుబ్రమణ్యం, జిల్లాఆర్థిక కార్యదర్శి జి.రామ్మోహన్, రాష్ట్ర కౌన్సిలర్లు పాలకొండయ్య, వెంకటసుబ్బయ్య, సీనియర్ నాయకులు శ్రీనివాసులు, సుబ్బారెడ్డి, జిల్లా కార్యవర్గసభ్యులు మల్లేశ్వరరెడ్డి, సురేష్, మీర్ సాబ్, నాగేంద్ర, రమేష్, మైదుకూరు మరియు దువ్వూరు మండలశాఖల అధ్యక్ష, కార్యదర్శులు, కార్యవర్గసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఉలవల కొరకు రిజిస్ట్రేషన్ తప్పనిసరి

విశాలాంధ్ర -సుండుపల్లె: మండల పరిధి లోని సుండుపల్లె -2 రైతు సేవ కేంద్రం నందు ఉలవ పంట వేసే రైతులు ఉలవల కొరకు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఉద్యాన శాఖ సహాయకుడు మల్లికార్జున తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధవారం, గురువారం రెండు రోజుల్లో రైతు సేవ కేంద్రం దగ్గరకు వచ్చి ఉలవలు కావలసిన రైతులు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలిపారు. రైతుకు 10 కేజీల బస్తా సబ్సిడీ 80 శాతం పోను 174/- రూపాయలతో ఇవ్వడం జరు గుతుందని తెలిపారు. రిజిస్ట్రేషన్ కోసం వచ్చే రైతులు తమ ఆధార్ కార్డు జిరాక్స్ , భూమి పాసుబుక్ జిరాక్స్ మరియు ఫోన్ నెంబర్ తీసుకురావాల్సిందిగా తెలియజేశారు.

కమీషనర్ రామకృష్ణకు సన్మానం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఇక్కడ పనిచేస్తూ ప్రకాశం జిల్లా చీమకుర్తి నగర పంచాయతీ కమీషనర్‌గా బదిలీపై వెళుతున్న రామకృష్ణను మంగళవారం స్థానిక ఎమ్మెల్యే చదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ మూలె హర్షవర్ధన్‌రెడ్డి, ఎన్డీఏ కూటమి మండల ఇన్‌చార్జి తప్పెట్ల మధుసూదన్‌రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షులు మేకల జగన్ మోహన్‌రెడ్డి దుశ్శాలువలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కమీషనర్ రామకృష్ణ సేవలను గుర్తుకు తెచ్చారు. ఈ కార్యక్రమంలో నూతన కమీషనర్ శేషఫణి, ఏఈ సురేష్‌బాబు, జూనియర్ అసిస్టెంట్ సురేష్‌రెడ్డి, మేనేజర్ పుల్లయ్య, ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

స్కూటర్ ప్రమాదంలో వ్యక్తి మృతి

విశాలాంధ్ర- అట్లూరు : అట్లూరు మండలంలోని అట్లూరు క్రాస్ రోడ్ అడివయ్య సత్రం సమీపంలో రెడ్డిపల్లి గ్రామానికి చెందిన సిగేకేసయ్య 57 సంవత్సరాల వయసు శనివారం సాయంత్రం బైక్ పై కూర్చుని ఉండగా ఒక్కసారిగా అట్లూరు క్రాస్ రోడ్డు దళితకాలనీ కి చెందిన శ్రీరాముల కుమారుడు అతివేగంతో వెనుకాల నుంచి దూసుకు వచ్చి స్కూటర్ మీద కూర్చుని ఉన్న కేసయ్య ను ఢీకొట్టడంతో తలకు లోపల తీవ్ర గాయాలయ్యాయి. అనంతరం 108 లో కడప రిమ్స్ కు తరలించగా అక్కడి నుండి మెరుగైన వైద్యం కోసం తిరుపతి సిమ్స్ కు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందినట్లు మృతిని భావ ఈరి గోపాలయ్య తెలిపారు. కేశాలు మృతి జీర్ణించుకోలేక పోతున్నా మనీ అన్నారు. మృతహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తిరుపతి రుయా ఆసుపత్రి లో నిర్వహించి మృతదేహాన్ని మంగళవారం రెడ్డిపల్లి గ్రామానికి తీసుకువచ్చి దహన సంస్కారాలు చేశారు.మృతునికి భార్య ఒక కుమారుడు ముగ్గురు కుమార్తెలు కలరు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. రెడ్డిపల్లి సర్పంచ్ నాగం నర్సారెడ్డి, నాగ నరసింహారెడ్డి, లక్ష్మిరెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు కాకి బుషి కేశవ, కాసల ఐవారయ్య, చండువాయి పరుశురాముడు తదితరులు ఘనంగా నివాళులర్పించారు.

రక్తపక్ష కేంద్రాలపై అధికారులు చర్యలు చేపట్టాలి-సిపిఐ

విశాలాంధ్ర - జమ్మలమడుగు : జమ్మలమడుగు పట్టణంలో ఉన్నటువంటి రక్త పరీక్ష కేంద్రాలు ప్రజలను డబ్బులు కోసం పీడించే కేంద్రాలుగా ఉన్నాయని. అధికారులు చూస్తూ గుడ్డివార్ల వ్యవహరించడం దారుణమని సిపిఐ జమ్మలమడుగు కార్యదర్శి ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ రక్త పరీక్షలు చేసే కేంద్రాలు ప్రజల రక్త మాంసాలు పీక్కుతినే కేంద్రాలుగా ఉన్నాయని తెలిపారు.సీజనల్ వ్యాధిని దృష్టిలో పెట్టుకొని రక్తపరీక్ష కేంద్రాలు ఇష్టారాజ్యంగా డబ్బులు వసూలు చేస్తున్నారని ఇది పేద మధ్య తరగతి వర్గాలకు అన్యాయం జరుగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఆర్ఎంపీ డాక్టర్లు ప్రాథమిక వైద్య చేయాల్సిన వారు ఏకంగా అన్ని జబ్బులకు వైద్యం చేయడం సరైనది కాదన్నారు. జమ్మలమడుగు డిప్యూటీ డిఎంహెచ్ఓ ఉన్నప్పటికీ వారు చూస్తూ ఉండిపోవడం వెనుక కారణం ఏమిటో అర్థం కావడం లేదన్నారు.ఒకవైపు రక్తపక్ష కేంద్రాలు వేల రూపాయలు వసూలు చేస్తున్న అధికారులు మొద్దులుద్దు నిద్ర పోవడం ఎంతవరకు సమంజసము వారే తెలుసుకోవాలి వెంటనే రక్త పరీక్షల దగ్గర ఏ పరీక్షకు ఎంతో ప్రభుత్వం నిర్ణయించిన రేట్లకు పరీక్ష కేంద్రాలుపని చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని వారు అధికారులు కోరారు. ఈ సమావేశంలో సిపిఐ నాయకులు రాంప్రసాద్ పాల్గొన్నారు.

పెన్నా నదిలో పెరుగుతున్న నీటి ప్రభావం

విశాలాంధ్ర- చెన్నూరు : గత రెండు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు గాను అలాగే ఎగువ ప్రాంతంలో వర్షాలు అధికంగా పడుతున్న కారణంగా పెన్నా నదిలో నీటి ప్రవాహం పెరుగుతోంది. పగటిపూట ఉష్ణోగ్రతల పెరిగిపోవడం ప్రజలు ఉక్కపోతతో అల్లాడుతున్న సమయంలో రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షం ప్రజలకు ఊరట నిచ్చింది. చెన్నూరు కొత్త రోడ్డు భవాని నగర్ పలు ప్రాంతాల్లో రోడ్లలో వర్షం నీరు చేరడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. పెన్నా నది ఎగువ ప్రాంతంలో భారీ వర్షాలు పడుతుండడంతో కుందు ఇతర నదులు వంకలు నుంచి వస్తున్న వరద నీరు పెన్నా నదిలోకి చేరుతున్నది. చెన్నూరు వద్ద 13 వేల క్యూసెక్కులు వరద నీరు పెన్నా నది లో ప్రవహిస్తూ దిగువ ఉన్న సోమశిల ప్రాజెక్టులోకి చేరుతున్నది. శ్రీశైలం జలాశయం నుంచి కుందూ నది ద్వారా వదులుతున్న వరద నీరు క్రమిపి తగ్గుముఖం పడుతున్నది.30 వేల క్యూసెక్కులు వరద నీరు పెన్నా నదిలో ప్రవహించేది. ప్రస్తుతం పెన్నా నదిలో 11 వేలు క్యూసెక్కులు మాత్రమే ప్రవహిస్తున్నది. భారీ వర్షాల కారణంగా పెన్నా నదిలోకి వర్షం నీరు చేరడంతో ప్రస్తుతం 2 వేలు క్యూసెక్కుల నీరు పెన్నా నదిలో నీటి ప్రవాహం పెరిగింది.

సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం :ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: సంక్షేమం, అభివృద్ధే కూటమి ప్రభుత్వ ధ్యేయం అని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నాడు మున్సిపల్ పరిధిలోని 38, 39, 40, 41 వార్డులలో కూటమి ప్రభుత్వం పూర్తి చేసుకున్న 100రోజుల పాలనలో చేసిన మంచిని ప్రజలకు వివరించేందుకు ఏర్పాటుచేసిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం ద్వారా ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను అధికారులతో కలిసి ప్రజలకు వివరించారు. అనంతరం నిర్వహించిన ప్రజా వేదిక కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గడిచిన వంద రోజులలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రధాన హామీలను అమలు చేసిందన్నారు. గత వైకాపా ప్రభుత్వ అరాచక పాలనపై విసిగి వేసారిన ప్రజలు మంచి నిర్ణయం తీసుకొని కూటమి ప్రభుత్వానికి అఖండ మెజారిటీని అందించారని తెలిపారు. ఇప్పటికే మెగా డీఎస్సీ, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ చట్టం రద్దు, అన్నా క్యాంటీన ప్రారంభం, పెన్షన్ల పెంపు తదితర పథకాలను అందించిందని అన్నారు. సంక్షోభంలోనూ సంక్షేమాన్ని అందించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుదే అన్నారు. రాబోయే దీపావళి పండుగను పురస్కరిం చుకొని ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీకి శ్రీకారం చుడుతున్నా మని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సీఎం సురేష్ నాయుడు, మాజీ ఎంపీపీ నంద్యాల రాఘ వరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మెన్లు ఆసం రఘు రామిరెడ్డి, వీఎస్ ముక్తి యార్, నియోజకవర్గ పార్టీ పరిశీలకుడు ఏవీఆర్ ప్రసాద్, పట్టణ అధ్యక్షుడు ఈవి సుధాకర్ రెడ్డి, ఆర్డీఓ శ్రీనివాసులు, మున్సిపల్ కమీషనర్ రఘు నాథ రెడ్డి, కౌన్సిలర్ రావులకొల్లు అరుణ, టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పొలం పిలుస్తుందిని సద్వినియోగం చేసుకోండి

మండల వ్యవసాయ అధికారి ఎస్వీ.సురేష్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర -కడప : కడప మండలంలోని నానాపల్లె, అలంకానిపల్లె గ్రామాల నందు పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి ఎస్వీ సురేష్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులకు గ్రామ సభ నిర్వహించి పంట నమోదు పైన, పంటల బీమాపైన, పిఎం కిసాన్ పథకం పైన అవగాహన కల్పించడం అయినది. అదేవిధంగా రైతులు సాగుచేసిన వరి పంటను పరిశీలించి ఎరువుల వాడకము, సేంద్రియ ఎరువులు వాడకం వలన ఉపయోగాలు పంట పైన సంభవించే చీడ పీడలను నివారణకు తీసుకోవలసిన చర్యలు తెలపడం అయినది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సురేష్ కుమార్ రెడ్డి, ఏఈవోలు మెహరాజ్, పావని, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆడపూర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో విద్యార్థులతో సాయి లోకేష్

విశాలాంధ్ర-నందలూరు : గురుకుల పాఠశాలలో ప్రధాని నరేంద్ర మోదీ పుట్టినరోజులు వేడుకల్లో ముఖ్యఅతిథిగా రాజంపేట పార్లమెంట్ బిజెపి అధ్యక్షులు సాయి లోకేష్ పాఠశాల సిబ్బందితో కలిసి పాఠశాల ప్రాంగణంలో చెట్లు నాటిన బిజెపి నాయకులు భారతదేశ ప్రధాని నరేంద్ర మోదీ పుట్టినరోజు సందర్భంగా ఆడపూరు గ్రామంలో ఉన్నటువంటి అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ప్రధాని నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు చెట్లు నాటేందుకు బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు మస్తానయ్య పిలుపు మేరకు భారతీయ జనతా పార్టీ రాజంపేట పార్లమెంట్ అధ్యక్షుడు సాయి లోకేష్ హాజరయ్యారు. గురుకుల పాఠశాల సిబ్బంది అలానే విద్యార్థులతో కలిసి పాఠశాల ప్రాంగణంలో సాయి లోకేష్ బిజెపి నాయకులు చెట్లు నాటినారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ ఇంత విశాల కరమైన వాతావరణంలో ఈ స్కూలు ఉండడం గొప్ప విశేషమని.గురు బ్రహ్మ, గురు విష్ణు, గురు దేవో మహేశ్వరః ప్రతి విద్యార్థి గురువును దైవంగా భావించాలని.భవిష్యత్తుకు గురువు అనుభవాన్ని వారధిగా చేసుకుని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాజంపేట కోకన్వీనర్ డాక్టర్ అరిగె రాంప్రసాద్, అంబేద్కర్ గురుకుల పాఠశాల చైర్మన్ మురళి, బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు పోతురాజు మస్తానయ్య, బిజెపి పార్టీ రాష్ట్ర మైనార్టీ నాయకుడు అహ్మద్, బిజెపి పార్టీ సీనియర్ నాయకులు విఠలాచార్య, కోడూరు ఆదినారాయణ, పఠాన్ మెహర్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి మండిపల్లి, ఎమ్మెల్యే వరద

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక ప్యారడైస్ కళ్యాణ మండపం నందు ప్రొద్దుటూరు పట్టణానికి చెందిన బంగారు వ్యాపారస్తుడు ఇలియాస్ కుమారుడు వివాహ వేడుకకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. మంత్రి మండిపల్లికి ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి, ఇలియాస్ ఘనంగా స్వాగతం పలికారు. ఈ సంధర్భంగా వారు కాసేపు చర్చించుకున్నారు.

పూడిక తీత పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: మంగళవారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా రిషి అపార్ట్మెంట్ చుట్టుప్రక్కల ప్రాంతాలను ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి సందర్శించినప్పుడు అక్కడి ప్రజలు కాలువల నీరు రోడ్లపైకి వస్తున్నా యని ఎమ్మెల్యేకు విన్నవించారు. ఇందుకు ఎమ్మెల్యే స్పందిస్తూ వెంటనే కాలువల యందు పూడిక తీత పనులను ప్రారంభించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఈ సంధర్భంగా మున్సిపల్ అధికారులు పనులు చేపట్టారు. ఈ పనులను ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి పరిశీలించారు.

నాగార్జున మోడల్ స్కూల్ వరద బాధితులకు విరాళం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ :మారుతి నగర్ లో ఉన్న నాగార్జున మోడల్ స్కూల్స్ యాజమాన్యం విద్యార్థిని విద్యార్థులు వరద బాధితుల సహాయార్థం సేకరించిన విరాళం రూ. 1.20 లక్షలు స్కూల్ యాజమాన్యం, సిబ్బంది, విద్యార్థులు మంగళవారం కలిసి కలెక్టర్ శివ శంకర్ కు అందజేశారు. ఈ సందర్భంగా నాగార్జున మోడల్ స్కూల్ చైర్మన్ శివశంకర్ రెడ్డి మాట్లాడుతూ. విపత్తు సమయంలో ప్రతి ఒక్కరూ ఆర్థికంగా ఆదుకునేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మా వంతు సహాయంగా ఆర్థికంగా సహాయపడుతున్నందుకు సంతోషంగా ఉందన్నారు.

విద్యార్థులు సమాజ సేవకు అంకితం కావాలి

- బి.టి.ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.కృష్ణవేణి

విశాలాంధ్ర-మదనపల్లె : స్థానిక చారిత్రాత్మక బి.టి.ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం ఎన్.ఎస్.ఎస్ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.కృష్ణవేణి అధ్యక్షత వహించి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటితరం విద్యార్థులు సామాజిక సేవా నిరతిని పెంపొందించుకోవాల్సిన అవసరం చాలా ఉందని,అందుకు తగిన ప్రాతిపదికను జాతీయ సేవా పథకం అందిస్తుందన్నారు.అధ్యాపక సంఘం,రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మలిగి రాఘవరెడ్డి మాట్లాడుతూ త్వరలో బిటి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేయబోయే రక్తదాన శిబిరంలో విద్యార్థులు చురుగ్గా పాల్గొనాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జి.శ్రీదేవి,ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డాక్టర్ శైలజా సి.ఎస్,తెలుగు అధ్యాపకులు డాక్టర్ దేరంగుల శ్రీనివాసులు,కెమిస్ట్రీ అధ్యాపకులు డాక్టర్ జి.చిన్నారెడ్డి, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

మాల మహానాడు నియోజకవర్గ అధ్యక్షునిగా మంచాల సాల్మన్

విశాలాంధ్ర - జమ్మలమడుగు : రాష్ట్ర అధ్యక్షులు యనుముల రాజ కుమార్ ఆదేశాలతో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నేగల జానీ ఆధ్వర్యంలో మంగళవారం జమ్మలమడుగు నియోజకవర్గ మాల మహానాడు కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా నియోజకవర్గ అధ్యక్షుడిగా మంచాల సాల్మన్,నియోజకవర్గ ఉపాధ్యక్షులుగా బరిగల రాజు లను ఏకగ్రీవంగా ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో ఎన్నుకున్నారు.

దళితులు కట్టుకుంటున్న ఇళ్లను కూల్చడం అన్యాయం :సీపీఐ

విశాలాంధ్ర-పీలేరు : కె.వి పల్లి మండలం గర్నిమిట్ట గ్రామంలో దళితుల కట్టుకుంటున్న ఇల్లు కూల్చడం చాలా అన్యాయమని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి టి ఎల్ వెంకటేష్ అన్నారు. అవి అక్రమంగా నిర్మిస్తున్నట్లయితే వారికి నిజంగానే ఇల్లు లేకపోతే పునరావాసం కింద పక్కా ఇల్లు నిర్మించాలని వారు డిమాండ్ చేశారు. అంతేకానీ వారిని అవమానించే విధంగా ప్రవర్తించకూడదని అధికారులకు హితువు పలికారు.అదేవిధంగా మండలంలో అగ్రవర్ణాలు, డబ్బున్న బలిసిన వాళ్ళు యదేచ్చగా ప్రభుత్వ భూములైన కుంట ,బండ, చెరువు భూములు, రోడ్డుకు సంబంధించిన భూములు, ఆక్రమించుకొని, ఒకపక్క బిల్డింగులు కడుతుంటే ఎందుకు చర్య తీసుకోరన్నారు. వీటి పైన సమగ్ర విచారణ జరిపించాలని నిజమైన లబ్ధిదారులకు న్యాయం చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

ప్రజలకు మంచి చేసేదే మన ప్రభుత్వం

విశాలాంధ్ర-వేముల : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విజన్ కలిగిన నాయకుడని వంద రోజుల్లో ప్రణాళికగా బద్దంగాముందు కెళ్తూ అభివృద్ధి పనులు అమలపరుస్తున్న నాయకుడు చంద్రబాబు నాయకుడు అని, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారథి రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని నల్లచెరువు పల్లె గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలొ వేంపల్లి మండల పరిశీలికుడు అంజిగుట్టు రఘునాథ్ రెడ్డి తో పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో అల్పాహారం, పండ్లు పంపిణీ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: సర్వోదయ ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు పట్టణ శివార్లలోని మదర్ థెరిస్సా సేవా వృద్ధాశ్రమంలో పి.సుగమంచి పల్లి వాసులు కీర్తి శేశులు ఒంటెద్దు రామసుబ్బారెడ్డి 12వ వర్ధంతిని పురస్కరించుకొని అల్పాహారం,పండ్లు పంపిణీ చేశారు. ఎస్ఐఆర్‌డి సొసైటీ ప్రెసిడెంట్ ఎంవి సుబ్బారెడ్డి కల్పిస్తున్న ఆశ్రమ నిర్వాహకులు రాజేష్‌కు అభినందనలు తెలిపారు.

పోటీ పరీక్షల్లో సత్తా చాటాలి :ఎమ్మెల్యే షాజహాన్ భాష

విశాలాంధ్ర-మదనపల్లి : ఉర్దూ విద్యార్థులు పోటీ పరీక్షలలో సత్తా చాటాలని ఎమ్మెల్యే ఎం. షాజహాన్ బాషా అన్నారు. రాష్ట్ర మైనారిటీ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో సెంటర్ ఫర్ ఎడ్యుకేషనల్ డెవలప్మెంట్ ఆఫ్ మైనారిటీస్ సంస్థ ద్వారా గత నెల రోజులుగా స్థానిక మున్సిపల్ ఉర్దూ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న టీచర్స్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్) ఉచిత శిక్షణ ముగింపు కార్యక్రమం లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉర్దూ భాషాభివృద్ధికి, మైనారిటీల అభివృద్ధికి పెద్దపీట వేస్తుందన్నారు. ఇందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలోనూ టీచర్స్ ఎలిజిబిలిటీ టెస్ట్ పోటీ పరీక్షలకు హాజరయ్యే ఉర్దూ విద్యార్థులకు ఉచితంగా శిక్షణ అందిస్తుందన్నారు. గత నెల రోజులుగా పొందిన శిక్షణ ద్వారా టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్‌లో మంచి మార్కులు సాధించి టీచర్ పోస్టు లను సాధించాలన్నారు. మైనారిటీ లలో విద్యాచైతన్యం రావాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం రాష్ట్ర ఎడ్యుకేషనల్ డెవలప్మెంట్ ఆఫ్ మైనార్టీ సంస్థ ద్వారా ముద్రింపబడిన స్టడీ మెటీరియల్ ను విద్యార్థులకు ఉచితంగా అందజేశారు. కాగా అన్నమయ్య జిల్లాకు సంబంధించి మదనపల్లిలో ఏర్పాటుచేసిన ఉచిత శిక్షణా కేంద్రంలో శిక్షణ పొందుతున్న ఇతర జిల్లాల విద్యార్థులకు ఎమ్మెల్యే తన

సొంత నిధులతో వసతి, భోజన సౌకర్యాలను కల్పించారు.భవిష్యత్తు లో జరిగే డిఎస్సీకు కూడా తన వంతు సహకారం అందించి, ఉచిత భోజన, వసతి సౌకర్యాలను కల్పిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రూటా రాష్ట్ర నాయకులు పఠాన్ న్ మహమ్మద్ ఖాన్, కౌన్సిలర్ నాగార్జున బాబు గాంధీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ నాయకులు ఎస్. ఎ. మస్తాన్, పార్టీ నాయకులు నాదేళ్ల విద్యాసాగర్, గంగారపు నవీన్ చౌదరి, దాదూ ఖాన్, జనసేన నాయకులు రామాంజనేయులు, ప్రధానోపాధ్యాయులు ఏ. షాజహాన్, పాఠశాల కమిటీ ఛైర్మన్ మహమ్మది, ఉపాధ్యాయులు ఇస్మాయిల్, హాఫిజా, నాదిర్ షావలి వివిధ జిల్లాలకు చెందిన టెట్ శిక్షణార్థులు పాల్గొన్నారు.

సంక్షోభంలోనూ సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి

విశాలాంధ్ర - జమ్మలమడుగు : రాష్ట్ర కూటమి ప్రభుత్వం సంక్షోభంలో ఉన్న సంక్షేమ ఫలాలు అందిస్తూ వంద రోజులు పూర్తి చేసుకుందని ఎమ్మెల్యే చదిపిరాళ్ల ఆదినారాయణ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం జమ్మలమడుగు మండలం మోరగుడి గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజా వేదిక కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, టిడిపి ఇంచార్జ్ భూపేష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలు జమ్మలమడుగు నియోజకవర్గ ఎలాంటి అభివృద్ధి పనులకు నోచుకోలేదని అన్నారు. త్వరలో జేఎస్డబ్ల్యూ సంస్థ స్టీల్ ప్లాంట్ నల్లకొలుకుతుందన్నారు. అలాగే మైలవరం మండలం తలమంచిపట్నం సమీపంలో మరో సిమెంట్ ఫ్యాక్టరీ నిర్మాణం జరుగుతుందన్నారు. అలాగే సోలార్ విద్యుత్ ప్లాంట్ ను కూడా నెలకొల్పుతున్నామన్నారు. దీని ద్వారా జమ్మలమడుగు నియోజకవర్గంలో ఉన్న యువతకు, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. జమ్మలమడుగు నియోజకవర్గంలో ఉన్న భూములు కూడా ధరలు పెరుగుతాయి అన్నారు. టిడిపి ఇంచార్జ్ భూపేష్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని తెలిపారు. వందరోజుల పాలనలో అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందించామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొండయ్య, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

వరద బాధితులను ఆదుకోవడం అభినందనీయం

రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గుజ్జుల ఈశ్వరయ్య

విశాలాంధ్ర -అట్లూరు : విజయవాడ రాజధాని నగరం తీవ్రమైన వరదలు కారణంగా అతలాకుతలమై నగరం లోని ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడ్డ విషయం తెలిసిందే. ఇందులో ప్రభుత్వ చర్యలతో పాటు ఏపీ వీఆర్ఏ వెల్ఫేర్ అండ్ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో 3 రోజులపాటు నగరంలోని బుడమేరు. జక్కంపూడి. చెత్తపేట. వాటర్ ట్యాంక్ కాలనీ. మార్కెట్ యార్డు కాలనీ . చెత్తపేట. అజిత్ సింగ్ నగర్. లు లోని నిరాశ్రయులను గుర్తించి వారికి నిత్యవసరల సరుకులు దుస్తులు. దుప్పట్లు పంపిణీ చేయడంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ బాషా కీలకంగా వ్యవహరించారు. దాతల సహాయార్థం అసోసియేషన్ పిలుపును అందుకొని అభ్యర్థనలు చేసి వస్తు. సామాగ్రిలు. సమకూర్చు కోవడం లోను సేవా దృక్పథంతో వ్యవహరించారు. ఈయన సేవలు గుర్తించి విజయవాడ లోని రాష్ట్ర కార్యాలయం నందు రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గుజ్జుల ఈశ్వరయ్య చేతుల మీదుగా సన్మానంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు నల్లిపోగు నాగేశం, రాష్ట్ర ప్రధానకార్యదర్శి కొమ్ముది ఈశ్వరయ్య. బొట్ల నాగసుబ్బయ్య యాదవ్. గుర్రాల హరికృష్ణ రాయల్, కోడూరు పుల్లయ్య. పాల్గొన్నారు.

పొగాకు నివారణపై ఆన్లైన్ అవగాహన సదస్సు

విశాలాంధ్ర -కడప : పొగాకు నివారణ పై ఆన్లైన్ అవగాహన సదస్సు ఢిల్లీ నుండి కేంద్ర మంత్రి జేపీ. నడ్డా ఆన్లైన్‌గా ప్రారంభించారు. ఇందులో పొగాకు తీసుకోవడం వల్ల వచ్చే శారీరక, మానసిక సమస్యల పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంను ఐ ఎం హెచ్ కడప నందు వీక్షించారు.ఇందులో పాల్గొన్నవారు వైద్య కలశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.సురేఖ,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శారద, ఐ ఎం హెచ్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఆర్.వెంకట్రాముడు,మెడికల్ నర్సింగ్ సూపరింటెండెంట్ లు,ఐ ఎం హెచ్ డాక్టర్లు ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వందరోజుల్లోనే రాష్ట్ర అభివృద్ధికి శ్రీకారం చుట్టిన చంద్రబాబు- ఎమ్మెల్యే

విశాలాంధ్ర- పీలేరు : కలకడ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల్లోనే ఎంతో అభివృద్ధి చేసి పలు సంక్షేమాలు అందించి రాష్ట్రాన్ని గాడిలో పెట్టిన ఘనత చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమని,తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అన్నారు.ఆయన కలకడ పట్టణంలోని కూటమి కార్యకర్తలతో వంద రోజులు అభివృద్ధి కరపత్రాన్ని విడుదల చేశారు.ఆయన మాట్లాడుతూ గడిచిన ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం 12 లక్షల కోట్లు అప్పుచేసి,విశాఖలో ఐదు వందల కోట్లరూపాయల ప్రభుత్వ సొమ్ముతో ప్యాలెస్ నిర్మించు కున్నారన్నారు. పట్టణ, గ్రామాల అభివృద్ధి, మౌలిక వసతులు అన్ని కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందించి అభివృద్ధి వైపు నడిపిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ, బిజెపి, జనసేననేతలు ,కార్యకర్తలు,నల్లారి అభిమానులు పాల్గొన్నారు.

విద్యతో పాటు సేవాభావం అలవర్చుకోవాలి- ప్రిన్సిపాల్ వెంకటరెడ్డి

విశాలాంధ్ర-పీలేరు: విద్యార్థులు విద్యతో పాటు సేవాభావం అలవర్చుకోవాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వై. వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఘనంగా ఎన్ఎస్ఎస్ దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో మంచి అల వాట్లతో నడుచుకుంటూ సమాజంలో నాకోసం కాదు మీకోసం అనే ఎన్ ఎస్ ఎస్ నినాదంతో ప్రతి పనిని తమ పనిగా భావించి సేవా దృక్పథంతో సేవా భావాన్ని అలవర్చుకోవాలని ఉద్బోధించారు. విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రత, మొక్కల పరిరక్షణ, వివిధ రకాల అంటువ్యాధులపై అవగాహన కల్పించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి బాలకృష్ణ అధ్యాపకులు ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

విద్యార్థులు సేవా భావాన్ని అలవరచుకోవాలి

విశాలాంధ్ర-నందలూరు : విద్యార్థి దశ నుంచి విద్యార్థులు సేవా భావాన్ని అలవారాచుకోవాలనే ఉద్దేశ్యముతో జాతీయ సేవా పథకం 1969 లో భారత ప్రభుత్వము ఏర్పాటు చేసిందని రాజంపేట స్పెషల్ జ్యూడిషల్ మేజిస్ట్రేట్ డాక్టర్ పసుపులేటి శంకర్ అన్నారు. జాతీయ సేవా పథకము దినోత్సవ సందర్భంగా నందలూరు లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా డాక్టర్ శంకర్ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు సేవా భావాలు పెంచుకోవాలన్నారు.సభకు అధ్యక్షులు గా ఉండిన కళాశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి ఎన్ఎస్ఎస్ భావాలను వివరించారు. చివరగా మేజిస్ట్రేట్ డాక్టర్ శంకర్ ను కళాశాల అధ్యాపకులు వసంత్ రమేష్ తదితరులను సన్మాణించిన కార్యక్రమములో కళాశాల సిబ్బంది సమత సురేష్ విద్యార్థులు పాల్గొన్నారు.

సంక్షోభంలోనూ సంక్షేమాన్ని అందిస్తున్న ఘనత చంద్రబాబుదే: సుగవాసి

విశాలాంధ్ర –రాజంపేట: రాష్ట్రంలో దుష్ట పాలన పోయి, ప్రజా పాలన కొన సాగుతుందని రాజంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ ఇన్చార్జ్ సుగవాసి బాల సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమంలో భాగంగా రాజంపేట రూరల్, ఊటుకూరు గ్రామ పంచాయితీ పరిధిలో నిర్వహించిన మంచి ప్రభుత్వం, ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ 100 రోజులు ఎన్డీఏ పాలనలో సీఎం చంద్రబాబు నాయుడు అనేక సంక్షేమ పథకాలతో ప్రజల చేత "ఇది మంచి ప్రభుత్వం "అని నిరూపించు కుంటు న్నారు. నాడు పేదల రక్తంతో పరిపాలన చేసిన వైసిపి ప్రభుత్వాన్ని అంతమొందించి, రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ప్రజల వద్దకే పాలన అనే నినాదంతో పాలన సాగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గీతాంజలి విద్యా సంస్థల అధినేత ఎస్వి రమణ, టి లక్ష్మీనారాయణ, డాక్టర్ సుధాకర్, సంజీవరావు, వెంకటేశ్వర నాయుడు, గుగ్గిళ్ళ చంద్రమౌళి, వెంకటేశ్వర్లు, రవికుమార్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు గృహోపకరణాలు పంపిణీ

విశాలాంధ్ర- పులివెందుల: టీస్టాల్ గిరి ప్రథమ వర్ధంతిని పురస్కరించు కొని పట్టణంలోని ముద్దనూరు రోడ్డులో గల వికలాంగుల కమ్యూనిటీ భవనంలో ఆయన కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంస్మరణ కార్యక్ర మంలో వారి కుమార్తె ప్రీతి చైతన్య, సహచర మిత్రులు లోమడ జనార్దన్ రెడ్డి తదితరులు దస్తగిరిల ఆధ్వర్యంలో 30 మంది దివ్యాంగులకు గృహోపకరణాలైన నాన్ స్టిక్ కుక్ వేర్స్ పంపిణీ చేశారు. అనంతరం దివ్యాంగులకు స్వీట్లు పండ్లు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రభాకుల దస్తగిరి సతీమణి పద్మావతి , కుమార్తె ప్రీతిచైతన్య, ఆయన మిత్రులు లోమడ జనార్ధన రెడ్డి , టీచర్ కృష్ణమూర్తి, సుబ్బారెడ్డి, ప్రసాద్ , గంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన నాపరాళ్ళ వ్యాపారులు

-మంత్రి కొల్లు రవీంద్ర కు 'ఆది 'ఫోన్

-సానుకూలంగా స్పందించిన అమాత్యులు

విశాలాంధ్ర - యర్రగుంట్ల: ఈ ప్రాంతానికి చెందిన పలువురు నాప రాళ్ల పరిశ్రమల యజమానులు ,వ్యాపారులు మంగళవారం స్థానిక ఎమ్మెల్యే చది పి రాళ్ల ఆదినారాయణ రెడ్డిని కలిసి రాయల్టీ పన్ను అంశాన్ని వివరించారు. నాపరాల్ల రవాణాకు సంబంధించి రాయల్టీ అధిక మొత్తంలో ఉందని, వ్యాపారం కూడా అంతంత మాత్రంగానే ఉన్న కారణంగా తాము ఆర్థికంగా నష్టపోతున్నామని ఎమ్మెల్యే ఆదికి వ్యాపారులు వివరించారు. దీంతో స్పందించిన ఆదినారాయణ రెడ్డి వెంటనే ప్రతినిధులతో సెల్ఫోన్ ద్వారా చర్చించారు . అలాగే గనులు భూగర్భ వనరుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తో కూడా ఫోన్ లో మాట్లాడారు . ఇప్పటికే నాపరాయి పరిశ్రమ నష్టాల ఊబిలో కూరుకు పోయిందని పలు పరిశ్రమలు మూతపడ్డాయని మంత్రి రవీంద్ర కు వివరించారు. ప్రస్తుత రాయల్టీ అంశం ఈ రంగంపై మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందం లా ఉందని ఎమ్మెల్యే ఆది మంత్రికి వివరించారు . సాధ్యాసాధ్యాలను పరిశీలించి రాయల్టీ విషయంలో కొంత వెసులుబాటు కల్పించడం ద్వారా ఈ రంగాన్ని ఆదుకోవాలని ఎమ్మెల్యే కొల్లు రవీంద్రను కోరారు . ఆదినారాయణ రెడ్డి కోరిన మేరకు సానుకూలంగా స్పందించిన అమాత్యులు. ఇదే విషయమై నాపరాల వ్యాపారులు సోమవారం టిడిపి నియోజకవర్గ బాధ్యులు చది పి రాళ్ల భూపేష్ రెడ్డిని కూడా కలిసి సమస్యను వివరించారు.

పోరుమామిళ్ల పట్టణ అభివృద్ధికి ప్రణాళికలు : ఎమ్మెల్సీ

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ అధ్యక్షతన పట్టణంలోని పంచాయితీ కార్యాలయం ఆవరణలో రాష్ట్ర ప్రభుత్వం 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా మంచి ప్రభుత్వం ఎందుకంటే ! అనే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్ఎల్సీ రామ్ భూపాల్ రెడ్డి ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అరాచకం, విధ్వంసం రాజ్యమేలాయని అన్నారు. ప్రస్తుత తెలుగుదేశం ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమంతో ముందుకు దూసుకుపోతోంది అన్నారు. ఆరు నెలల్లో సూపర్ సిక్స్ పథకాలన్నీ అమలు చేస్తామని ఎమ్మెల్సీ ప్రజలకు భరోసా ఇచ్చారు. వాలంటీర్ల వ్యవస్థతో పని లేకుండానే పెన్షన్లు విజయవంతంగా అందించామన్నారు. రాబోయే ఐదు సంవత్సరాల లోపల 20 లక్షల ఉద్యోగాలు అందించే దిశగా ఎన్డిఏ ప్రభుత్వం ముందుకు పోతోంది అన్నారు. కడప జిల్లాలో అత్యధికంగా బద్వేల్ నియోజకవర్గంలోని పేదల భూములు, ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురయ్యాయని అన్నారు. ఎవరైతే అన్యాయంగా పేదల భూములు, ప్రభుత్వ భూములు ఆక్రమించారో వారి వద్ద నుంచి ఒక సెంటీ మీటర్ కూడా వదలకుండా తిరిగి తీసుకుంటామన్నారు. వికషిత్ భారత్, వికషిత్ ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ఎన్డీఏ ప్రభుత్వం ముందుకు పోతోంది అన్నారు. ఈ కార్యక్రమం లో బద్వేల్ నియోజకవర్గం నాయకులు రితీష్ రెడ్డి, రోశన్న, పోరుమామిళ్ల మేజర్ పంచాయితీ సర్పంచ్ యనమల సుధాకర్, తాహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీడీవో వరప్రసాద్, మండల స్పెషల్ ఆఫీసర్ విజయకుమార్, పంచాయితీ కార్యదర్శి వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

జెఎన్‌టియులో బిటెక్ ఫలితాలు విడుదల

విశాలాంధ్ర-పులివెందుల: స్థానిక జెఎన్‌టియు కళాశాలలో మంగళవారం ఆగస్టు / సెప్టెంబర్ - 2024 నెలలో నిర్వహించినటువంటి బిటెక్ రెండవ సంవత్సరం రెండవ సెమిస్టర్, మూడవ సంవత్సరం రెండవ సెమిస్టర్ (ఆర్ 20)రెగ్యులర్ ఫలితాలను విడుదల చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అరుణ కాంతి, వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జీ.వి.సుబ్బారెడ్డి తెలిపారు. ఈ ఫలితాలను కొద్ది సమయంలోనే విడుదల చేసినందుకు గాను పరీక్ష కేంద్ర విభాగాధిపతులైన డాక్టర్ ఎస్.హుస్సేన్ వలి మరియు డాక్టర్ యం.సాంబయ్యలను ప్రిన్సిపాల్ మరియు వైస్ ప్రిన్సిపాల్ అభినందించారు.పరీక్ష ఫలితాలను కళాశాలల వెబ్ సైట్ లో పొందుపరిచామని, విద్యార్థులు వెబ్ సైట్ లో పరీక్ష ఫలితాలు తెలుసుకోవచ్చు అన్నారు. ఉత్తీర్ణులైన విద్యార్థులను ,పరీక్ష కేంద్ర విభాగాల అధిపతులు, వివిధ డిపార్ట్మెంట్ ల విభాగాధిపతులను వారు అభినందనలు తెలిపారు.

అన్నమయ్య ప్రాజెక్ట్ వరద బాధిత రైతులను ఆదుకోవాలి

విశాలాంధ్ర-రాజంపేట: మూడేళ్ల క్రితం జవాద్ తుఫాన్ కారణంగా అన్నమయ్య ప్రాజెక్టు డ్యాం తెగిపోయి నష్టపోయిన పరీవాహక బాధిత రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రీజెన్సీ నలంద విద్యాసంస్థల డైరెక్టర్, ప్రముఖ పారిశ్రామికవేత్త డాక్టర్ జి.ఎన్ నాయుడు ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం స్థానిక నలంద పాఠశాలలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం అన్నమయ్య వరద బాధితులను ఆదుకోవడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ప్రాజెక్టు పరివాహక ప్రాంతాల ప్రజలు అందరూ వ్యవసాయదారిత కుటుంబాలేనని, ప్రస్తుత ఎన్ డి ఏ ప్రభుత్వం మరోమారు ప్రాజెక్టును, అక్కడి ప్రజల దుర్భర జీవితాలను పరిశీలించి డ్యాం పునర్నిర్మాణంగామించి వరద బాధితులను, రైతులను ఆదుకోవాలని కోరారు. దేశంలోనే విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు ఒక్కరేనని, విజయవాడలో సంభవించిన వరదలలో 72 ఏళ్ల వయసులోనూ ప్రజల కోసం పరితపించి వరద బాధితులను అన్ని విధాల ఆదుకోవడం ప్రశంసనీయమని అన్నారు. ఎన్డీఏ 100 రోజుల పాలనలో చంద్రబాబు అనుభవంతో వ్యవస్థలన్నీ చక్కదిద్దడం జరుగుతోందని వివరించారు. బాబు పాలనలో ఈ ఐదేళ్లలో రాష్ట్రం అభివృద్ధి బాటలో పరుగులు పెట్టడం ఖాయమని అన్నారు. ఆయన రాజంపేట నియోజకవర్గం వైపు కూడా దృష్టి సారించి వెనకబడిన ఈ ప్రాంతాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయాలని కోరారు. రాజంపేటలో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉందని, పరిశ్రమలు లేక ఉపాధి కరువై గల్ఫ్ దేశాలకు వలసలు పోతున్నారని ఆవేదన చెందారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాజంపేట నియోజకవర్గం పై దృష్టి సారించి తన మార్కును చాటుకోవాలని ఆకాంక్షించారు.

పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలి

ఆర్‌డబ్ల్యుఎస్ ఈఈ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ ధర్నా

విశాలాంధ్ర-మదనపల్లె: పీలేరు నియోజకవర్గంలోని ఝరికోన ప్రాజెక్టు వాటర్ సప్లయ్ కార్మికులకు 2023 నవంబర్ నుంచి నేటి వరకు జీతాలు చెల్లించలేదని, జీతాలు చెల్లించని కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకొని ,కార్మికులకు చెల్లించాల్సిన 11 నెలల వేతనాలు తక్షణమే చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ డిమాండ్ చేశారు. మంగళవారం మదనపల్లి లోని ఆర్డబ్ల్యుఎస్ ఈఈ కార్యాలయం వద్ద కార్మికులు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతు దాదాపు 12 సంవత్సరాలుగా జరికోన ప్రాజెక్టు పరిధిలో వాటర్ సప్లయ్ కార్మికులు 40 మంది దాకా పనిచేస్తున్నారని ,వారికి చెల్లించాల్సిన వేతనాలు నెలనెలా సక్రమంగా చెల్లించకుండా నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్న కాంట్రాక్టర్ పై చట్టరీత్యా చర్యలు తీసుకుని, కార్మికులకు రావాల్సిన 11 నెలల వేతనాలు తక్షణమే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మదన పల్లి పట్టణ కార్యదర్శి తిరుమల, దేవా, వెంకటరమణ, మురళి ,కార్మికులు గుర్రప్ప,ఆనంద కుమార్, రామాంజు లు, రవి, నాగరాజు, మురళి,శివ భరత్ రెడ్డి, సుధాకర్, యర్రయ్య, భాస్కర్ రెడ్డి,గురునాథ తదితరులు పాల్గొన్నారు.

నగరంలో పర్యటించిన మున్సిపల్ కమిషనర్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : మునిసిపల్ కమిషనర్ వై.ఓ.నందన్ మార్నింగ్ విసిట్లో భాగంగా బిల్డప్ సర్కిల్ ఎస్బిఐ కాలనీ, బచ్చుంపల్లి ప్రాంతాలను శానిటేషన్ విభాగా అధికారులు, ఇంజినీరింగ్ విభాగా అధికారులతో కలిసి పరిశీలించారు. ఎస్బిఐ కాలనీ నుంచి బచింపల్లి మీదుగా మూతపడిన డ్రైన్ ను తక్షణమే ఉపయోగంలోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని మలేరియా విభాగ అధికారులకు ఆదేశించారు. రాత్రి కురిసిన వర్షానికి నీరు ఎక్కడ నిల్వ ఉండకుండా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జెసిబి ద్వారా ట్రంచ్ కాలువలను ఏర్పాటు చేసి నీటిని పంపించు పనులను పరిశీలించారు. ఎస్బిఐ కాలని ప్రజల విన్నపాలను తెలుసుకున్నారు. త్వరలో శాశ్వత పరిష్కారం చేసే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. తగిన ప్రణాళికలను సిద్ధం చేస్తున్నామని పేర్కొన్నారు. వర్షపు నీరు ఎక్కడ నిల్వ ఉండకుండా తక్షణమే తగు చర్యలు తీసుకోవలసినదిగా శానిటేషన్ విభాగా అధికారులకు ఆదేశించారు. నగరంలో ఎక్కడైన నీరు నిలువ ఉంటే వ్యాక్యూమ్ వెహికల్, గల్ఫర్ ద్వారా నీటిని తొలగించు విధంగా చర్యలు తీసుకోవాలని సానిటేషన్, ఇంజినీరింగ్ ఆదేశించారు.

అక్రమ కట్టడాలు తొలగింపు

విశాలాంధ్ర - బద్వేలు : బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని సిద్ధమ్మ గుడి వద్ద గల హౌసింగ్ లేఔట్ లో 1568 మంది పేదలకు ఇల్లు ప్లాట్లు ఇవ్వడం జరిగింది గోపవరం రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్లు 1047 1048 1049 1053 64/1 65/1 నెంబర్లలో ప్లాట్ ఇవ్వడం జరిగింది. అందులో 11 ఓపెన్ స్పేస్ కలవు అందులో 3 ఓపెన్ స్పేస్ లు ఒక్కొక్కటి 50 సెంట్లు కల మూడు ఫ్లాట్లు కలవు అందులో గుర్తు తెలియని వ్యక్తులు ఆక్రమించి కట్టడాలు చేయడం జరిగింది. అది మున్సిపాలిటీ కమిషనర్ వివి నరసింహారెడ్డి దృష్టికి వచ్చింది. వెంటనే అక్రమ కట్టడాలు తొలగించాలని అధికారులనుఆదేశించారు. ఆదేశాల మేరకు అధికారులు జెసిపి సహాయంతో తొలగించారు. ఈ కార్యక్రమంలో టిపిఓ చంద్రమోహన్ నరసయ్య జయరామిరెడ్డి గంగయ్య అవును ప్లానింగ్ సెక్రటరీ లు సుధాకర్ రెడ్డి సురేంద్ర పాల్గొన్నారు.